# పాఠశాల విద్యలో కార్యక్రమాలు/పథకాలు

# INITIATIVES IN SCHOOL EDUCATION

## అవలోకనం:

మానవ వనరుల అభివృద్ధికి కేంద్రమైన మూలం విద్య దేశం యొక్క సామాజిక ఆర్థిక వ్యవస్థల సమతౌల్యతలో విద్య ప్రముఖ పాత్ర పోషిస్తుంది. నాణ్యమైన జీవనానికి మంచి పౌరులుగా మారటానికి, మన పిల్లల సమగ్ర అభివృద్ధి జరగాలి. విద్యలో బలమైన పునాదులు నిర్మించడం ద్వారా దీనిని సాధించవచ్చు. ఈ లక్ష్య సాధనలో మానవ వనరుల అభివృద్ధి (MHRD) మంత్రిత్వశాఖ రెండు విభాగాల ద్వారా పనిచేస్తుంది.

- పాఠశాల విద్య మరియు అక్షరాస్యత విభాగం (DoSE & L)
- ఉన్నత విద్య విభాగం

పాఠశాల విద్య మరియు అక్షరాస్యత విభాగం దేశంలో పాఠశాల విద్య అభివృద్ధికి బాధ్యత వహిస్తుండగా, ఉన్నత విద్య విభాగం యునైటెడ్ స్టేట్స్ మరియు చైనా తరువాత ప్రపంచంలోనే అతిపెద్దదైన మన ఉన్నత విద్యావ్యవస్థకు బాధ్యత వహిస్తుంది. మానవ వనరుల అభివృద్ధి సంస్థ (MHRD), దాని సంస్థలైన (నేషనల్ కౌన్సిల్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్) జాతీయ విద్యా పరిశోధన శిక్షణా మండలి–(NCERT), జాతీయ విద్యా ప్రణాళిక మరియు పరిపాలన సంస్థ (నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ప్లానింగ్ అండ్ అడ్మినిస్ట్రేషన్)–(NIEPA), సార్వత్రిక పాఠశాల సంస్థ (నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూలింగ్) (NIoS), జాతీయ ఉపాధ్యాయ మండలి (నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యూకేషన్) (NCTE) మొదలగు సంస్థలతో కలిసి పనిచేస్తుంది. MHRD యొక్క పరిధి విస్తృతమైనది అయినప్పటికీ, SE & L (స్కూల్ ఎడ్యుకేషన్ & లిటరసి) విభాగం సార్వత్రికవిద్యలోని గుణాత్మకతపై తీసుకున్న ఇటీవలి కార్యక్రమాల గురించి మాత్రమే ఈ మాడ్యూల్ దృష్టిపెడుతుంది.

### అభ్యసన లక్ష్యాలు

ఈ మాడ్యూల్ (Modul) చదివిన తరువాత : శిక్షణార్థులు కింద పేర్కొన్న వాటిని అమలు పరచగలుగుతారు.

- పాఠశాల విద్య అక్షరాస్యత విభాగం ఇటీవల పాఠశాల విద్య కోసం నిర్వహించిన PGI (Performance Grading Index) సామర్థ్య నిర్ధారణ సూచిక UDISE + వంటి కార్యక్రమాల గురించి అవగాహన పొందుతారు.
- పాఠశాల విద్య యొక్క నాణ్యతను మెరుగుపరచటానికి సమగ్ర శిక్షా యొక్క లక్ష్యాలను మరియు నిబంధనలను అర్థం చేసుకుంటారు.
- పిల్లలకు అనుభవపూర్వక, ఆనందకరమైన అభ్యసనాన్ని అందించడానికి గ్రంథాలయ పుస్తకాలను ఉపయోగించి పఠన అలవాటును ప్రోత్సహించడానికి మరియు క్రీడలు, బడి తోటలు, యువత మరియు పర్యావరణ క్లబ్బులు మొదలైన వాటికి సంబంధించిన కార్యక్రమాలను చేపడతారు.

SCERT TELANGANA

## పరిచయము (Introduction) :

1976కు ముందు, విద్య అనేది రాష్ట్రాల యొక్క బాధ్యత. 1976 రాజ్యాంగ సవరణ ద్వారా విద్యను ఉమ్మడి జాబితాలో చేర్చడం ఒక గొప్ప ముందడుగు. దీని వల్ల ఆర్థిక మరియు పరిపాలనాపరమైన సమస్యలు మరియు ఒక కొత్త భాగస్వామ్యం పంచుకునే బాధ్యత కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య కలిగింది. కానీ విద్యలో రాష్ట్రాల పాత్ర మరియు బాధ్యత చాలా వరకు మారలేదు. అయితే విద్య యొక్క జాతీయ మరియు సమగ్ర స్వభావాన్ని బలోపేతం చేయడం, అన్ని స్థాయిలలో బోధనా వృత్తిలో నాణ్యత మరియు ప్రమాణాలను మెరుగుపరడచడం, అధ్యయనం మరియు పర్యవేక్షణ వంటి పెద్ద బాధ్యతను తీసుకోవడానికి కేంద్రప్రభుత్వం అంగీకరించింది. దేశం యొక్క విద్యావసరాలు, సార్వత్రిక ఎలిమెంటరీ విద్య UEE (యూనివర్సలైజేషన్ ఆఫ్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్) సాధించడానికి మరియు మాధ్యమిక విద్యను ప్రోత్సహించడానికి, భారతప్రభుత్వం సాధారణంగా కేంద్రీకృత ప్రాయోజిత పథకం కేంద్ర ప్రాయోజిత పథకాలు (CSS) గా పిలువబడే అనేక కార్యక్రమాలు మరియు ప్రాజెక్టులను ప్రారంభించింది. CSSలు అనేవి రాష్ట్ర / కేంద్రపాలిత ప్రాంతం (యుటి) ప్రభుత్వాలు అమలు చేసే పథకాలు, అయితే వీటికి నిధులను ఎక్కువగా కేంద్రప్రభుత్వం కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వ వాటాతో సమకూరుస్తుంది.

ప్రభుత్వం వివిధ కేంద్ర ప్రాయోజిత పథకాల అమలులో విద్యపై జాతీయ విధానాల సూత్రాలకు అనుగుణంగా, అందరికీ సమానమైన, నాణ్యమైన విద్యను అందించటానికి, దేశం యొక్క మానవ వనరుల సామర్థ్యాన్ని పూర్తిగా ఉపయోగించుకోవడానికి ఒక సమగ్ర విధానాన్ని అనుసరిస్తుంది. దీని సాధారణ లక్ష్యాలు : పాఠశాల విద్యను మెరుగు పరచి అందుబాటులోకి తేవడం అందరికీ నాణ్యమైన సమానమైన విద్యను అందించడం. ఇటీవల ఎంహెచ్ఆర్డి. పాఠశాల విద్య యొక్క నాణ్యతను మెరుగుపరచడానికి పాలన సమస్యలు పరిష్కరించడానకి అభ్యసన ఫలితాలలో మెరుగుదల తీసుకురావడానికి సమగ్ర శిక్షా పథకం కింద పనితీరు ప్రగతి సూచికలు (PGI), UDISE+ ఆడిట్ (షగునోత్సవ్) మరియు నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే (NAS ) వంటి వివిధ కొత్త కార్యక్రమాలను చేపట్టింది. ఈ కార్యక్రమాల విజయం వాటి సమర్థవంతమైన అమలు, జాతీయస్థాయి నుండి అన్ని స్థాయిలలో అనగా పాఠశాలస్థాయి వరకు సంస్థల మధ్య సంబంధాల సమన్వయంపై ఆధారపడి ఉంటుంది.

## సమగ్రశిక్షా - పాఠశాల విద్యకోసం సమీకృత పథకం :

పాఠశాల ప్రభావవంతంగా పనిచేయాలనే విస్తృత లక్ష్యంతో పూర్వ పాఠశాలస్థాయి నుండి 12వ తరగతి వరకు విస్తరంచే విధంగా మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ 2018-19లో సమగ్రశిక్షాను ప్రారంభించింది. ఈ పథకం ద్వారా పాఠశాల అభివృద్ధి, సమాన అవకాశాలు- అభ్యసన ఫలితాలుగా ప్రతిఫలింప చేస్తుంది.

ఈ కార్యక్రమాలన్నియూ పాఠశాల స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు సమస్యలను సమర్థవంతంగా అమలు చేసినప్పుడు మాత్రమే విజయవంతమవుతాయి. సమగ్రశిక్షా ఇంటిగ్రేటెడ్ పథకం (Samagra Shiksha - Integrated Scheme For School Education) : మానవ వనరుల అభివృద్ధి మంత్రత్వశాఖ 2018-19లో సమగ్రశిక్షాను ప్రారంభించింది. పాఠశాల ప్రభావవంతంగా పనిచేయటానికి విస్తృత లక్ష్యంతో పాఠశాల విద్యా రంగానికి ఇది ప్రీ-స్కూల్ నుండి 12వ తరగతి వరకు విస్తరించి పాఠశాల విద్య మరియు సమానమైన అభ్యసన ఫలితాలకు సమాన అవకాశాల పరంగా కొలుస్తారు. ఇది సర్వశిక్షా అభియాన్ (SSA) రాష్ట్రీయ మాధ్యమిక శిక్షాఅభియాన్ (RMSA) మరియు ఉపాధ్యాయ విద్య (TE) యొక్క మూడు పూర్వపు పథకాలను కలిగి ఉన్నది. ఈ పథకం

SCERT TELANGANA




పూర్వప్రాథమిక, ప్రాథమిక, ప్రాథమికోన్నత మాధ్యమిక నుండి మాధ్యమికోన్నత పాఠశాల స్థాయిల వరకు వివిధ స్థాయిలలో వ్యవస్థల పని తీరును మెరుగుపరచడం మరియు పాఠశాల విద్యానాణ్యతను, ఫలితాలను మెరుగుపరిచే దిశగా ప్రోత్సహిస్తుంది.

పాఠశాల విద్య అనగా పూర్వప్రాథమిక, ప్రాథమిక, ప్రాథమికోన్నత, సెకండరీ నుండి సీనియర్ సెకండరీ పాఠశాల స్థాయిలుగా ఈ పథకం భావిస్తుంది. విద్య కోసం సుస్థిర అభివృద్ధి గమ్యాలు (సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్) (SDG) ప్రకారం ప్రీ-స్కూల్ నుండి సీనియర్ సెకండరీ దశ వరకు కలుపుకొని సమానమైన నాణ్యమైన విద్యను నిర్ధారించడం ఈ పథకం యొక్క లక్ష్యం.

సుస్థిర అభివృద్ధి గమ్యంలోని - 4.1 2030 నాటికి బాలురు మరియు బాలికలు అందరూ ఉచిత, సమానమైన మరియు నాణ్యమైన ప్రాథమిక మరియు మాధ్యమిక విద్యను సంబంధిత మరియు సమర్థవంతమైన అభ్యసన ఫలితాలను సాధించేలా చేయాలని చెబుతుంది. 4.5 ప్రకారం 2030 నాటికి, విద్యలో లింగ అసమానతలను తొలగించాలని మరియు వికలాంగులు, స్థానిక ప్రజలు మరియు హాని కలిగించే పరిస్థితుల్లో ఉన్న పిల్లలతో సహా బలహీనంగా ఉన్నవారికి అన్ని స్థాయిలో విద్య మరియు వృత్తి శిక్షణకు సమాన అవకాశాన్ని కల్పించాలని పేర్కొంది.

**మనం ప్రతిస్పందిద్దాం (Let us Reflect) :**

- విద్యలో లింగ అసమానతలను తొలగించడం అనే ప్రక్రియ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించడంలో ఎలా సహాయపడుతుంది?
- మీ పాఠశాల / సంస్థకు సంబంధించి ప్రత్యేక అవసరాలతో కూడిన అభ్యాసకుడు అతని / ఆమె విద్యను విజయవంతంగా పూర్తిచేసిన ఏదైనా అభ్యసన ప్రక్రియ గురించి మీ సహోద్యోగితో పంచుకోండి.

**పథకం యొక్క లక్ష్యాలు :**

- నాణ్యమైన విద్యను అందించడం మరియు విద్యార్థుల అభ్యసన ఫలితాలను మెరుగుపరచడం.
- పాఠశాల విద్యలో సామాజిక మరియు లింగ అంతరాలను తగ్గించడం.

SCERT TELANGANA

- పాఠశాల విద్య యొక్క అన్ని స్థాయిలలో సమ్మిళితత్వానికి మరియు సమానత్వానికి భరోసా ఇవ్వడం.
- పాఠశాల స్థాయిలో కనీస ప్రమాణాలకు భరోసా కల్పించడం.
- వృత్తి విద్యను ప్రోత్సహించడం.
- ఉచిత మరియు నిర్బంధ విద్య (RTE) చట్టం, 2009 అమలుకు రాష్ట్రాలకు సహకరించడం.
- ఉపాధ్యాయ శిక్షణ కోసం నోడల్ ఏజెన్సీలుగా SCERT & స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ మరియు DIET లను బలోపేతం చేయడం మరియు మెరుగుపరచడం.

**పథకం యొక్క లక్షణాలు :**

- పాఠశాలలను అన్ని ప్రాంతాలకు అందుబాటులోని తీసుకురావడం ద్వారా నాణ్యమైన పాఠశాల విద్యను అందించడం, సీనియర్ సెండరీ స్థాయి వరకు పాఠశాలలను ఉన్నతీకరణ చేయడం.
- పాఠశాలలు నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగా ఉండేలా తగిన మౌలిక సదుపాయాలను కల్పించడం.
- పాఠశాల గ్రంథాలయల బలోపేతం కోసం పాఠశాల గ్రాంటును 5,000 నుండి 20,000 వరకు పెంచడం, కాంపోజిట్ స్కూల్ గ్రాంటును 25,000 నుండి లక్ష వరకు పెండం. (విద్యార్థుల సంఖ్య ఆధారంగా) అందులో కనీసం 10% స్వచ్ఛతా కార్యాచరణ ప్రణాళిక కోసం ఖర్చు చేయాలి.
- క్రీడా పరికరాలకు వార్షిక గ్రాంట్ రూ. 5,000 ప్రాథమిక పాఠశాలలకు, రూ. 10,000 ప్రాథమికోన్నత పాఠశాలలకు, మాధ్యమిక పాఠశాలలకు మరియు సీనియర్ మాధ్యమిక పాఠశాలలకు రూ. 25,000 కేటాయించడం.
- ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు (CWSN) సంవత్సరానికి రూ. 3,500 (నెలకు 200 స్టైఫండ్‌తో కలిపి) CWSN ఆడపిల్లలకు ఒకటి నుండి పన్నెండవ తరగతి వరకు కేటాయించడం.
- ప్రతి బిడ్డకు 600 రూపాయలు యూనిఫాం కోసం కేటాయించడం.
- పాఠ్యపుస్తకాలకు రూ. 250 నుండి 400 వరకు ప్రతి పిల్లవాడికి కేటాయించడం.
- కస్తూర్భాగాంధీ బాలికా విద్యాలయాలను (KGBV) 8వ తరగతి నుండి 6-12 తరగతులు ఉండేలా విస్తరించడం.
- ఉపాధ్యాయుల నాణ్యతను మెరుగుపరిచేందుకు రాష్ట్ర విద్యా పరిశోధనా శిక్షణా సంస్థ (SCERT) మరియు జిల్లా విద్యా శిక్షణా సంస్థలు (DIETs) వంటి ఉపాధ్యాయ విద్యా సంస్థలను బలోపేతం చేయడం.
- స్మార్ట్ తరగతి గదులు, డిజిటల్ బోర్డులు మరియు డైరెక్ట్ టు హెూమ్ (డిటిహెచ్) ఛానల్స్ ద్వారా విద్యలో మెరుగైన డిజిటల్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం.
- నిర్బంధ ఉచిత విద్యా హక్కు చట్టం (RTE) చట్టం యొక్క సెక్షన్ 12(1) (సి) కింద రీయింబర్స్‌మెంట్‌తో సహా అన్ని నిబంధనల అమలు కోసం రాష్ట్రాలు మరియు UT లకు మద్దతు ఇవ్వడం.

SCERT TELANGANA

- సంక్లిష్ట ప్రాంతాలలో పిల్లలకు ఆశ్రమ పాఠశాలలు మరియు హాస్టళ్ళను ఏర్పాటు చేయడం.
- సమతుల విద్యా అభివృద్ధిని ప్రోత్సహించే దృష్ట్యా, విద్యాపరంగా వెనుకబడిన బ్లాక్స్ (EBBS), LWES, స్పెషల్ ఫోకస్ డిస్ట్రిక్ట్స్ (SFDS) సరిహద్దు ప్రాంతాలు మరియు NITI ఆయోగ్ గుర్తించిన 117 జిల్లాలకు ప్రాధాన్యత ఇవ్వడం.

***'సమగ్రశిక్షా' అనే శీర్షికను దాని లక్షణాల ఆధారంగా ఎలా సమర్ధిస్తారు?***

ఈ పథకం యొక్క ప్రధాన ప్రాధాన్యత రెండు 'టి (T)'లు టీచర్ మరియు టెక్నాలజీ మీద దృష్టిపెట్టడం ద్వారా పాఠశాల విద్యయొక్క నాణ్యతను మెరుగుపరచడం. అన్ని స్థాయిల్లో అభ్యసన ఫలితాలను మెరుగుపరచడం ఈ పథకం యొక్క ప్రధాన ఉద్దేశ్యం. ఈ పథకం నిబంధనల పరిధికి లోబడి వివిధ కార్యక్రమాల ప్రణాళిక రచన మరియు అమలుకు అందుబాటులో ఉన్న వనరులను వినియోగించుకోడానికి రాష్ట్ర ప్రభుత్వాలకు మరియు కేంద్రపాలిత ప్రాంతాలకు పూర్తి స్వేచ్ఛనివ్వడానికి ప్రతిపాదించింది. విద్యార్థుల సమోదు, బాధ్యతలకు కట్టుబడి ఉండటం (Committed Liabilities) అభ్యసన ఫలితాలు మరియు వివిధ పనితీరు సూచికల ఆధారంగా లక్ష్యాత్మక ప్రమాణాల ఆధారంగా నిధులు కేటాయించాలని ప్రతిపాదించారు.

పాఠశాల విద్య యొక్క వివిధ స్థాయిల్లో పరివర్తన రేట్లు మెరుగుపరచడానికి మరియు పాఠశాల విద్యను పూర్తి చేయడానికి పిల్లలకు సార్వత్రిక విద్య అందుబాటును (Universal Access) ప్రోత్సాహించడంలో ఈ పథకం సహాయపడుతుంది. ఉపాధ్యాయ విద్యయొక్క ఏకీకరణ పాఠశాల విద్యలో విభిన్న సహాయక నిర్మాణాల మధ్య ఏకీకృతమైన శిక్షణా క్యాలెండర్, బోధనలో ఆవిష్కరణలు, మార్గదర్శకత్వం మరియు పర్యవేక్షణవంటి వాటిద్వారా అనుసంధానం చేయటానికి వీలు కల్పిస్తుంది. ఈ పథకం రాష్ట్ర విద్యా పరిశోధనా శిక్షణా సంస్థ (SCERT) ను నోడల్ ఏజన్సీగా మార్చడానికి వీలు కల్పిస్తుంది. ఇది అవసరం-దృష్ట్యా మరియు డైనమిక్‌గా శిక్షణా కార్యక్రమాలను నిర్వహించడం మరియు పర్యవేక్షించడం చేస్తుంది. అన్ని రాష్ట్రాలు మరియు యుటిలలో (UT) మరియు సమాజం యొక్క విభాగాలలో మంచి నాణ్యమైన విద్యను విస్తరించడానికి మరియు సాంకేతిక పరిజ్ఞానం యొక్క ప్రయోజనాలను పొందడానికి వీలు కల్పిస్తుంది.

***పథకం అమలు (Implemeation of the Scheme)***

రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో పాఠశాల విద్యలో సొంతంగా స్టేట్ ఇంప్లిమెంటేషన్ సొసైటి ద్వారా ఈ పథకం విభాగం కేంద్రప్రాయోజిత పథకంగా అమలు చేస్తున్నారు. జాతీయ స్థాయిలో, మానవ వనరుల అభివృద్ధి మంత్రి నేతృత్వంలోని పాలకమండలి మరియు పాఠశాల విద్యమరియు అక్షరాస్యత కార్యదర్శి నేతృత్వంలోని ప్రాజెక్ట్ అప్రూవల్‌బోర్డ్ (PAB) ఉంది. ఆర్థిక మరియు ప్రగతిశీల నిబంధనలను సవరించడానికి మరియు ఆమోదించడానికి పాలకమండలికి అధికారం ఉంది. పథకం యొక్క మొత్తం ముసాయిదాలో అమలు చేయడానికి వివరణ్మాక, మార్గదర్శకాలు ఇటువంటి మార్పులలో పాఠశాల విద్యయొక్క నాణ్యతను మెరుగుపర్చడానికి ఆవిష్కరణలు మరియు జోక్యాలు ఉంటాయి. ఎడ్యుకేషనల్ కన్సల్టెంట్స్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎడ్.సి.ఐ.ఎల్)లోని టెక్నికల్ సపోర్ట్ గ్రూప్ (టి.ఎస్.జి.) ఈ విభాగానికి సహాయం చేస్తుంది. సర్వశిక్షా అభియాన్ యొక్క పూర్వపు పథకాల యొక్క సాంకేతిక సహాయక బృందాలను విలీనం చేయడం ద్వారా అందుబాటు (Access) సమానత్వం మరియు విద్యయొక్క నాణ్యతకు సంబంధించిన క్రియాత్మక రంగాలలో సాంకేతిక సహాయాన్ని అందించడానిక రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్



SCERT TELANGANA

(RMSA) మరియు ఉపాధ్యాయ విద్య మొత్తం పాఠశాల విద్యారంగానికి రాష్ట్రాలు ఒకే ప్రణాళికను తీసుకురావాలని భావిస్తున్నారు. ఎనిమిది ఈశాన్య రాష్ట్రాలు అరుణాచల్‌ప్రదేశ్, అస్సాం, మణిపూర్, మేఘాలయ, మిజోరం, నాగాలండ్, సిక్కిం మరియు త్రిపుర మరియు మూడు హిమాలయ రాష్ట్రాలకు 90:10 నిష్పత్తిలో కేంద్రం మరియు రాష్ట్రాల మధ్య నిధుల భాగస్వామ్య విధానం ఉంది. జమ్ముకాశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్, మరియు ఉత్తరాఖండ్ మరియు శాసనసభ ఉన్న అన్ని ఇతర రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలకు 100% కేంద్రం గ్రాంటు స్పాన్సర్ చేయబడింది. ఇది అక్టోబర్ 2015లో కేంద్ర ప్రాయోజిత పథకాల యొక్క హేతుబద్ధీకరణపై ముఖ్యమంత్రుల ఉపసంఘం యొక్క సిఫారసులకు అనుగుణంగా ఉంది.

***ఈ పథకంయొక్క భాగాలు :***

పూర్వ పాఠశాల విద్య (ప్రీ-స్కూల్) విద్య : అనేక పరిశోధనల తరువాత పూర్వ ప్రాథమిక విద్యను సమగ్రశిక్షా అమలు ముసాయిదా అవసరాన్ని మరియు ప్రాముఖ్యతను గుర్తించింది. బహుళ పరిశోధన అధ్యయనాలలో సూచించిన నాణ్యమైన పూర్వ పాఠశాల విద్య (ప్రీ-స్కూల్) విద్యపాఠశాలలో పిల్లల పరోగతి మరియు విజయాన్ని పెంచడమేకాక భవిష్యత్ వృద్ధి, అభ్యాసం మరియు అభివృద్ధికి పునాదివేయుటకు, సానుకూల దృక్పథాలను మరియు నేర్చుకోవాలనే కోరికను అభివృద్ధిచేస్తుంది. అందువల్ల, పిల్లలకు నాణ్యమైన పూర్వ పాఠశాల విద్య (ప్రీ-స్కూల్) అనుభవాలను అందించడం అత్యవసరం. సమగ్రశిక్షా కింద పూర్వ పాఠశాల విద్య (ప్రీ-స్కూల్) ప్రోగ్రాంను ప్రస్తుతం ఉన్న 'పడే భారత్' 'బడేభారత్' ప్రోగ్రాం (Padhe Bharat, Badhe Bharat) గా ఒక కీలకమైన అంశంగా గుర్తించారు. దీనిలో భాషాభ్యసనం ప్రారంభం గురించిన పునాది, అభ్యసనం మరియు అక్షరాస్యత, ప్రాథమిక పాఠశాలల్లోని ప్రారంభ గణితానికి చెందిన సంఖ్యల మీద దృష్టిపెట్టడం జరుగుతుంది. స్థాయిని బట్టి పూర్వ పాఠశాల విద్య (ప్రీ-స్కూల్) నుండి ప్రాథమిక దశలోని ప్రారంభ తరగతులకు (Classes 1to 3) విస్తరించవచ్చు.

పాఠశాల విద్యలో నాణ్యతను సాధించడానికి పూర్వ పాఠశాల విద్య చాలా ముఖ్యమని ఎందుకు భావిస్తున్నారు? మీ రాష్ట్రం/కేంద్రపాలిత ప్రాంతాలలో పూర్వ పాఠశాల విద్యను అమలు చేయడంలోని సవాళ్ళు ఏమిటి?

సమగ్రశిక్షా పూర్వ పాఠశాల (ప్రీ-స్కూల్) విద్యను పాఠశాలలో అందించడానికి రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న కృషికి సహకరిస్తుంది. ఇది స్త్రీ శిశు అభివృద్ధి శాఖతో కలిసి ప్రాథమిక పాఠశాలల్లో అంగన్‌వాడీల ఏర్పాటుకు చోటు కల్పించడం, పాఠశాల విద్యా ప్రణాళిక అభివృద్ధికి సాధ్యమైన సహకారం అందిస్తుంది. పూర్వ పాఠశాల (ప్రీ-స్కూల్) కార్యక్రమం 2 సంవత్సరాల వ్యవధి అంటే 4-6 సంవత్సరాల వయస్సు పిల్లలకు ఉంటుంది. యుడిఐఎస్ఇ (UDISE) 2015-16 ప్రకారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో 41.3% పాఠశాల ఆవరణలోనే అంగన్‌వాడి (Co-Located) కేంద్రాలు ఉన్నాయి. 3-6 సంవత్సరాల వయస్సు గల పిల్లలను కలిగి ఉన్న సహ అంగన్‌వాడీలు 4-6 సంవత్సరాల వయస్సుగల పిల్లలను ప్రీ-స్కూల్ పిల్లలుగా పరిగణిస్తారు. యుడిఐఎస్ (UDISE) 2016-17 ప్రకారం ప్రాథమిక విభాగంలో 12.36 లక్షల పాఠశాలల్లో 2.94 లక్షల పాఠశాలలు 24% వాటాగా ప్రీ-ప్రైమరీ విభాగాలు ఉన్నాయి. 1.36 కోట్లమంది పిల్లలు పూర్వ పాఠశాల (ప్రీ-ప్రైమరీ) విభాగాలలో (రెండు విభాగాలు) చేరారు. అందులో కేవలం 0.36 కోట్లు మాత్రమే ప్రభుత్వ పాఠశాలలో ఉన్నారు. అధికారిక ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ పాఠశాల (ప్రీ-ప్రైమరీ) విద్యను అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం కోరుకున్నచోట ఈ పథకం సహాయాన్ని అందిస్తుంది.

SCERT TELANGANA

ఈ పథకం పారిశుధ్య సౌకర్యాలతో సహా సురక్షితమైన మౌలిక సదుపాయాల కోసం మార్గదర్శకాలను నిర్దేశిస్తుంది. పాఠశాల విద్యా రంగానికి సంబంధించిన పూర్వపు పథకాలైన సర్వ శిక్షా అభియాన్ (ఎస్.ఎస్.ఏ.), రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్ (ఆర్.ఎమ్.ఎస్.ఏ.) మరియు ఉపాధ్యాయ విద్య (టి.ఇ) లకు చెందిన సాంకేతిక సహాయక బృందాలను (టిఎస్‌జి) విలీనం చేయడం ద్వారా రాష్ట్రాలు ఒకే ప్రణాళికను తీసుకురావాలని భావిస్తున్నాయి. విద్య యొక్క నాణ్యత అందుబాటు మరియు సమానత్వాలకు సంబంధించిన క్రియాత్మక రంగాలలో తగిన పాఠ్యంశాల అభివృద్ధి మరియు అభ్యసన కార్యకలాపాలు, బోధనా పద్ధతులు, పెడగాజికల్ పోకడలు మరియు మదింపు (ఎసెస్‌మెంట్), ఉపాధ్యాయుల వృత్తిపరమైన అభివృద్ధి మరియు సమాజ భాగస్వామ్యం, పాఠ్యప్రణాళిక అభివృద్ధి అంగన్‌వాడీ కార్మికుల సామర్థ్యం పెంపొందించడం, పాఠశాల ఉపాధ్యాయులు మరియు ప్రధానోపాధ్యాయుల మార్గదర్శకత్వం మరియు మద్దతు, అభ్యాస సామగ్రిని అభివృద్ధి కోసం మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వశాఖ సమన్వయంతో ఈ పథకం ప్రాధాన్యత ఇస్తుంది. ప్రీ-స్కూల్ బలోపేతం కోసం రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలలోని ప్రతి పాఠశాలకు 3 లక్షలు అందించబడతాయి. విద్యార్థులలో పుస్తకపఠన అలవాటును పెంపొందించుకోవడం

### *సమగ్రశిక్షా కింద లైబ్రరీ గ్రాంట్ (పఢే భారత్ - బఢేభారత్)*

2018-19 నుండి కొత్తగా ప్రారంభించిన పడే భారత్ - బఢే భారత్ కింద కార్యకలాపాలను పూర్తి చేయడానికి మరియు అన్ని వయస్సుల విద్యార్థులలో పఠన అలవాట్లను పెంపొందించడానికి పాఠశాల గ్రంథాలయాలను బలోపేతం చేయడం జరిగింది. పుస్తకాల సదుపాయాలతోసహా ప్రభుత్వపాఠశాలలకు గ్రంథాలయ నిధులను మంజూరు చేస్తున్నారు. జాతీయసాధన సర్వే 2017 ద్వారా పుస్తక పఠనం పిల్లల విజయాన్ని మెరుగుపరుస్తుందని వెల్లడైంది. మొదటిసారిగా గ్రంథాలయ ప్రత్యేక వార్షిక నిధులకోసం మంజూరు సదుపాయం కల్పించారు. ప్రాథమికస్థాయి నుండి సీనియర్ సెకండరీ వరకు పాఠశాలలకు ఈ పథకం వర్తిస్తుంది. కింద వివరించిన విధంగా ప్రాథమికస్థాయి నుండి సీనియర్ మాధ్యమిక పాఠశాలలకు రూ. 5,000 నుండి రూ. 20,000 వరకు లైబ్రరీ గ్రాంట్ కేటాయించారు.

1. ప్రాథమిక పాఠశాలలకు రూ. 5,000/- వరకు ప్రాథమికోన్నత పాఠశాలలో రూ. 10,000/- వరకు.
2. కాంపోజిట్ ఎలిమెంటరీ స్కూళ్ళకు (Class I to VIII) రూ. 13,000/- వరకు
3. సెకండరీ స్కూల్స్‌కు (Class 9 & 10) రూ. 10,000/- వరకు
4. 6 to 12 తరగతులకు రూ. 15,000/- వరకు
5. కాంపోజిట్ సెకండరీ పాఠశాలలకు (Class 1 to 10) రూ. 15,000/- వరకు
6. కాంపోజిట్ సెకండరీ స్కూళ్ళకు (Class 9 to 12) రూ. 15,000/- వరకు
7. సీనియర్ సెకండరీ స్కూల్స్‌కు (Only Class 11 to 12) రూ. 10,000/- వరకు
8. కాంపోజిట్ సీనియర్ సెకండరీ స్కూల్స్‌కు(Class 1 to 12) రూ. 20,000/- వరకు

పఢేభారత్ - బఢే భారత్ దృష్టి కోణంలో (PB,BB) ప్రాథమిక స్థాయి నుండి హైయర్ సెకండరీస్థాయి వరకు పఠన ప్రక్రియలను మెరుగు పరచడానికి గ్రంథాలయ వనరులను వినియోగించారు. ఎప్పటికప్పుడు పుస్తకాలు, పత్రికలు మరియు సులభతరంగా అవగాహన చేసుకొనుటకు ఇతర పఠన సామాగ్రితో గ్రంథాలయాల ఆధునీకరణ మెరుగుదల మరియు అభివృద్ధి చేయటం కొరకు ఉపయోగిస్తున్నారు.

SCERT TELANGANA

**కృత్యం :**

ప్రతి ఒక్కరిని వ్యక్తిగతంగా తయారు చేయమనాలి. గడచిన 5 సం॥లలో చదివిన పుస్తకాల జాబితా తయారు చేయుట. పిల్లలు ఏ పుస్తకాలు చదువటానికి ఇష్టపడతారో చార్ట్ మీద రాసి ప్రదర్శించమనాలి. అందరిని ఒక రౌండు తిరిగి పిల్లలకు ఉపయోగపడే పుస్తకాల పేర్లు వారి పాఠశాల లైబ్రరీల కొరకు సేకరించమనాలి, జాబిత రూపొందించమనాలి.





***సమగ్రశిక్షా (Samagra Shiksha) కింద క్రీడా నిధి (Sport Grant) (Khele India Khile India) ఖేలే ఇండియా ఖిలే ఇండియా :***

పాఠశాలల్లో క్రీడలు పిల్లలకు మరియు విద్యావ్యవస్థకు అపారమైన ప్రయోజనాలు కలుగజేస్తాయి. క్రీడలు శారీరక ప్రభావశీల, సామాజిక మరియు జ్ఞానాత్మక అంశాల అభివృద్ధికి సహకరిస్తాయి. సాంఘిక నైపుణ్యాలు, సామాజిక ప్రవర్తనలు, జీవనశైలి, ఆత్మగౌరవం మరియు పాఠశాల అనుకూల వైఖరులను పదును పెట్టడంలో క్రీడలు ఎంతో దోహదం చేస్తాయి.

ఒక క్రీడకు అనేక ప్రయోజనాలు ఉంటాయి. క్రీడలు, సమగ్ర, శారీరక, మానసికాభివృద్ధికి దోహదం చేస్తాయి. ఆరోగ్యం కోసం ఏరోబిక్ మరియు ఎనరోబిక్ (Anarobic) శారీరక వ్యాయమాల పాత్రపై అవగాహన పెంచుతాయి మరియు ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయి.





క్రీడలు ఇతర వ్యక్తులతో కలవడానికి మరియు భావప్రసారం గురించి విభిన్న సామాజిక పాత్రలు పోషించడానికి, అనగా (సహనం మరియు గౌరవం వంటి సామాజిక నైపుణ్యాలను నేర్చుకోవడానికి) మరియు జట్టు/సామాజిక లక్ష్యాలను సర్దుబాటు చేయడానికి అవకాశాలను అందిస్తాయి. (ఒకరితో ఒకరు సహకారం మరియు సమన్వయం లాంటివి) మానసికంగా దృఢంగా ఉండటం, భావోద్వేగాలను అదుపులో ఉంచుకోగలగటాన్ని పెంపొందిస్తాయి.

**పిల్లల సమగ్ర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ఆటలు మరియు క్రీడలలో పాల్గొనడానికి వారికి అవకాశాలు ఇవ్వడం.**

సమగ్రశిక్షా కింద మొదటిసారిగా క్రీడాపరికరాలకు గ్రాంట్ ఇస్తున్నారు. ప్రతి ప్రాథమిక పాఠశాలకు రూ. 5,000 స్పోర్ట్స్‌గ్రాంట్, ప్రాథమికోన్నత పాఠశాలకు మరియు మాధ్యమిక మరియు సీనియర్ మాధ్యమిక పాఠశాలలకు రూ. 25,000 వరకు ఇండోర్ మరియు రూ. 10,000 ఔట్‌డోర్ ఆటలకోసం క్రీడా సామగ్రి సేకరించేందుకు ఇస్తున్నారు.

**కాంపోజిట్ స్కూల్‌గ్రాంట్ (Composite School Grant) :**

ఈ పథకం అన్ని ప్రభుత్వ పాఠశాలలకు వార్షిక పునరావృత పాఠశాల గ్రాంటును మంజూరు చేస్తుంది. ఇది పాఠశాలల్లో చెడిపోయిన/ పనికి రాని పరికరాల భర్తీకి మరియు ఆటలు, క్రీడా పరికరాలు, ప్రయోగశాలలు, విద్యుత్‌చార్జీలు, ఇంటర్నెట్, నీరు, బోధనా సామగ్రి వంటి ఇతర పునరావృత ఖర్చులను భరిస్తుంది. ఈ గ్రాంటు దిగువ పట్టికలో వివరించిన విధంగా పాఠశాలలోని విద్యార్థుల సంఖ్యను బట్టి సంవత్సరానికి రూ25,000 నుండి రూ. 1,00,000 ఉంటుంది.

| పాఠశాలలోని విద్యార్థుల సంఖ్య | స్కూల్‌గ్రాంట్ (School Grant) |
|---|---|
| ≤ 100 | Rs.25,000/- (కనీసం రూ. 2500/– స్వచ్ఛతా యాక్షన్ ప్లాన్ కొరకు) |
| >100 ≤ 250 | Rs.50,000/- (కనీసం రూ. 5000/– స్వచ్ఛతా యాక్షన్ ప్లాన్ కొరకు) |
| >100 ≤ 1000 | Rs.75,000/- (కనీసం రూ. 7500/– స్వచ్ఛతా యాక్షన్ ప్లాన్ కొరకు) |
| >1000 | Rs.10,000/- (కనీసం రూ. 10000/– స్వచ్ఛతా యాక్షన్ ప్లాన్ కొరకు) |

***సమ్మిళిత విద్యను అమలు పరచడం (Promoting Inclusive Education):***

పాఠశాల విద్యకు చెందిన పూర్వపు పథకాలైన SSA, RMSA, RTEల పథకాలలో ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులను కలుపుకొని పోవడం ఒక ముఖ్య ఉద్దేశ్యంగా ఉండేది. కలుపుకొనిపోయే ప్రత్యేక విద్యను పూర్వపు పిల్లల వికాసం ఒక ముఖ్య ఉద్దేశ్యం. 2018–19 సంవత్సరం నుండి, సమగ్రశిక్షా సిడబ్ల్యుఎస్ఎన్‌తో సహా విద్యార్థులందరికీ నాణ్యమైన అందించడానికి ప్రాధాన్యతను ఇస్తోంది. అందువల్ల సమగ్రశిక్షా కింద ఒక ముఖ్యమైన కార్యక్రమం CWSN యొక్కగుర్తింపు మరియు అంచనా, సహాయ ఉపకరణాలు, దిద్దుబాటు శస్త్రచికిత్సలు, బ్రెయిలీపుస్తకాలు, పెద్దముద్రణ పుస్తకాలు మరియు యూనిఫాంలు, చికిత్సాసేవలు, బోధనాభ్యాససామాగ్రి అభివృద్ధి (TLM) వంటి వివిధ విద్యార్థి ఆధారిత కార్యకలాపాలకు ఈ భాగం మద్దతు ఇస్తుంది. CWSN యొక్క స్వభావం మరియు అవసరాల గురించి సానుకూల వైఖరి మరియు అవగాహన కల్పించడానికి పరికరాలు, పర్యావరణ నిర్మాణం మరియు ఓరియంటేషన్ కార్యక్రమం, బోధనాసామాగ్రిని కొనుగోలు చేయడం/ అభివృద్ధి చేయడం, ప్రత్యేక అధ్యాపకులు మరియు పాఠ్యాంశాల అనుసరణపై సాధారణ ఉపాధ్యాయులకు శిక్షణ, ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు (6–14 సం॥ల వయస్సులోపు) ఉచిత మరియు నిర్బంధవిద్యాహక్కు (RTI) చట్టం 2009 అమలుకు కూడా ఈ భాగం మద్దతు ఇస్తుంది.

SCERT TELANGANA






ప్రస్తుతం సమగ్రశిక్షా ప్రత్యేక అవసరాలతో ఉన్న పిల్లలందరికీ 1వ తరగతి నుండి 12వ తరగతి వరకు నిరంతరాయంగా బాలికలకు నెలకు రూ.200 చొప్పున స్టైఫండ్ రూపంలో డైరెక్ట్ బెనిఫిట్‌ట్రాన్స్‌ఫర్ (DBT) ద్వారా అందిస్తోంది. ఇది 9 నుండి 12 తరగతుల్లోని ప్రత్యేక అవసరాలున్న పిల్లల (CWSN) కోసం ఒక్కొక్కరికి రూ. 3,000 నుండి రూ. 3,500 సంవత్సరానికి పెంచడం జరిగింది. దీనికి అదనంగా పాఠశాలల్లోని ప్రత్యేక అవసరాలున్న పిల్లల అవరాలను తగిన విధంగా పరిష్కరించడానికి ప్రత్యేక వనరుల మద్దతు (ప్రత్యేక బోధకుల జీతానికి ఆర్థిక సహాయం) కూడా అందుబాటులో ఉంచారు.

### కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు (KGBV)

సమగ్రశిక్షా యొక్క ప్రధాన లక్ష్యాలలో పాఠశాల విద్యలోని అన్ని స్థాయిల్లోని లింగ మరియు సామాజికవర్గ అంతరాలను పూరించడం ఒకటి. పర్యవసానంగా బాలికలు విద్యలో పాల్గొనడాన్ని ప్రోత్సహించడానికి ప్రస్తుత ప్రాథమిక స్థాయిలో ఉన్న కస్తూర్బాగాంధీ బాలికావిద్యాలయాలు (KGBV) మరియు సెకండరీ స్థాయిలో బాలికలహాస్టల్స్‌ను విస్తరించారు. ఈ పథకం ప్రకారం 12వ తరగతి వరకు అన్ని సౌకర్యాలను కల్పించారు.

ఈ పథకం 6 నుండి 12వ తరగతులలో చదువుకొవాలనుకునే 10–18 సంవత్సరాల వయస్సుగల బాలికలకు గుణాత్మక నాణ్యమైన విద్యను అందిస్తున్నది ఎస్సీ, ఎస్టీ, ఓబిసీ, మైనారిటీ వర్గాలు మరియు బిపిఎల్ కుటుంబాలకు ఇతర వెనుకబడిన సమూహాల బాలికలకు చెందిన బాలికలకు 6 నుండి 12వ తరగతి వరకు పాఠశాలలను అందుబాటులో ఉంచి విద్యను అందిస్తుంది. ఇప్పుడు KGBV ప్రాథమికోన్నత స్థాయి నుండి 12వ తరగతి వరకు అప్‌గ్రేడ్ చేయడానికి సమగ్రశిక్షా పథకం దోహదం చేస్తుంది. విద్యాపరంగా వెనకబడిన మరియు బాలికలకోసం ఆశ్రమ పాఠశాల లేని ప్రతి బ్లాక్‌లో 6–7 తరగతుల బాలికలకు కనీసం ఒక రెసిడెన్షియల్ పాఠశాల సౌకర్యాన్ని అందిస్తుంది.

10–18 సంవత్సరాల వయస్సు గల ఎస్సీ, ఎస్టీ, ఓబిసి, మైనారిటీ వర్గాలు మరియు బిపియల్ కుటుంబాలకు చెందిన బాలికలు 6 నుండి 12 తరగతులలో చదువుకోవాలనుకునే వారికి విద్య నందించటమే పథకం యొక్క లక్ష్యం. భవనం కోసం పునరావృతంకాని గ్రాంట్లతోపాటు, మానవశక్తి (Man Power) వ్యయంతోసహా అన్ని ఖర్చులను లెక్కించడానికి సమగ్రశిక్షా ఈ కింద విధంగా పునరావృతమయ్యే గ్రాంట్లను అందిస్తుంది.

1) 6 నుండి 8 తరగతులకు KGBVల కోసం సంవత్సరానికి రూ. 60 వరకు.

2) 6 నుండి 10 వరకు తరగతుల KGBVలకు సంవత్సరానికి రూ. 80 వరుకు.

3) 6 నుండి 12 వరకు KGBVల కోసం సంవత్సరానికి రూ. 1కోటి వరకు.

4) బాలికల వసతి గృహాలు (stand alone girls hostels) 9 నుండి 12 వరకు సంవత్సరానికి రూ. 25 లక్షలు.

SCERT TELANGANA

2018-19 వరకు మంజూరు చేసిన మొత్తం 5970 KGBVలలో ప్రస్తుతం 4841 KGBVలు పనిచేస్తుండగా 5.91 లక్షలమంది బాలికలు KGBVలల్లో చేరారు. 2018-19 సంవత్సరంలో 35 కొత్త KGBVలను మంజూరు చేసారు. 1232 KGBVలను 8 తరగతి నుండి 10/12 తరగతులకు అప్‌గ్రేడ్ చేసారు.

### *స్వీయరక్షణ శిక్షణ (Self Defense Training) :*

లింగ ఆధారిత హింస మనదేశ యొక్క ఎదుగుదల, అభివృద్ధిని ప్రభావితం చేసే అతిపెద్ద సమస్య.



నేషనల్ క్రైమ్‌రికార్డ్స్ బ్యూరో (NCRB) చేసిన క్రైమ్‌ఇన్ ఇండియా రిపోర్ట్‌ప్రకారం గత కొన్నేళ్ళుగా లింగ ఆధారిత నేరాలలో గణనీయమైన పెరుగుదల ఉంది. దురదృష్టవశాత్తు, నివేదించబడని వాటి గురించి సమాచారం (డేటా) అందుబాటులోలేదు.

దేశంలో బాలికలపై పెరుగుతున్న నేరాలను దృష్టిలో ఉంచుకొని వారి భద్రత మరియు రక్షణను నిర్ధారించడానికి పాఠశాలల్లో ఆత్మరక్షణ లేక స్వీయరక్షణ శిక్షణ ఇవ్వడం చాలాముఖ్యం. ఆత్మరక్షణ శిక్షణ అనేది బాలికలు తమ పరిసరాల గురించి మరింత తెలుసుకోవడం మరియు ఎప్పుడైనా ఊహించని పరిస్థితులను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండటానికి సహాయపడే జీవన నైపుణ్యం. ఆత్మరక్షణ శిక్షణ ద్వారా బాలికలు తమనుతాము రక్షించుకోవడానికి మానసికంగా, మేధోపరంగా మరియు శారీరకంగా బలంగా ఉండటం నేర్పుతారు. ఈ శిక్షణా పద్ధతులు బాలికలలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయి. బాలికావిద్యను ముఖ్యంగా సెకండరీ మరియు ఉన్నత సెకండరీ స్థాయికి ప్రోత్సహించడానికి మరియు పరివర్తనకు సహాయపడుతుంది. (Transition) పాఠశాలల్లో డ్రాప్ అవుట్ రేటును తగ్గిస్తుంది.

ఆత్మరక్షణ పద్ధతుల ద్వారా బాలికలు వారి ప్రధాన (Core) బలాన్ని పెంచడాన్ని బోధిస్తారు. ప్రమాదకరమైన పరిస్థితులలో దాడి చేసినవారిని అరికట్టడానికి ఒక వ్యూహాత్మక దాడి, పదునైన కిక్, కిక్ లేదా పంచ్ (Punch) చాలు. మార్షల్‌ఆర్ట్ శిక్షణ అవసరం లేదు. కీచైన్, దుపట్టా, మఫ్లర్, బ్యాగ్‌లు, పెన్‌లు, పెన్సిల్, నోట్‌బుక్ మొదలైనవి మెరుగైన ఆత్మరక్షణ ఆయుధాలుగా తమ ప్రయోజనం కోసం ఉపయోగించుకునేలా బాలికలకు శిక్షణ ఇస్తారు. సమగ్రశిక్షాకింద బాలికల నమోదు ఉన్న ప్రభుత్వపాఠశాలల్లో నెలకు రూ.3000 చొప్పున ఆత్మరక్షణ శిక్షణ కోసం అందిస్తున్నారు. ఈ శిక్షణ 6వ తరగతి నుండి 12 తరగతి వరకు విద్యార్థినులకు నిర్దేశించబడింది. కస్తూర్బాగాంధీ బాలికావిద్యాలయం (KGBVల) లో అభ్యసిస్తున్న బాలికలకు కూడా ఈ శిక్షణను ఇస్తున్నారు. రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలు ఈ సహాయాన్ని పొందుతాయి. మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వశాఖ, భారతప్రభుత్వం, పోలీసుశాఖ, హోమ్‌గార్డు, ఎన్‌సిసి లేదా ఇతర ప్రభుత్వ పథకాలతో అనుసంధానిత నిర్భయఫండ్ కింద కూడా ఆత్మరక్షణ శిక్షణ కోసం బాలికల నిధులు పొందవచ్చు.

### *పాఠశాల భద్రత (School Safety) :*

పిల్లలకు గౌరవంగా జీవించే మరియు సురక్షితమైన, రక్షిత, వృద్ధి మరియు అభివృద్ధికి అనుకూలమైన వాతావరణంలో విద్యను పొందేహక్కు ఉంది. పాఠశాల రక్షణ మరియు భద్రతను కేవలం మౌలిక సదుపాయాలు మరియు భౌతిక భద్రతకు మాత్రమే పరిమితం కాకుండా విస్తృతకోణం నుండి చూడాలి. పాఠశాల భద్రత అనేది సమస్య బెదిరింపు,

శారీరక హింస, లైంగిక హింస మరియు మానసిక ఇది శారీరక దండనాల కంటే మించినది. ఇది తీవ్రమైన కేసులలో మరణానికి కూడా దారి తీస్తుంది. ఈ మధ్యకాలంలో హింస మరియు విషాద సంఘటనలు హత్య, దాడులు, రేప్‌లు పాఠశాలలో జరిగినవని నివేదికలు చెబుతున్నాయి. పిల్లలకు హింస, నేర, అశ్లీలత మరియు మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని చూపించే అంతర్జాలం మరియు వీడియోల లభ్యత అధికంగా ఉన్నది. పిల్లలు మాదకద్రవ్యాలు, మత్తుపదార్థాలు మరియు సిగరెట్లను సులభంగా పొందగలుగుతున్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు సహచరులు నుండి ఒత్తిడి, పరీక్ష ఒత్తిడి మరియు మానసిక ఒత్తిడి కేసులలో ఆత్మహత్యకు దారితీసే విపరీత ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు సిబ్బంది నిర్లక్ష్యంగా ఉండడం అనేది ఒక ఆందోళనకరమైన అంశం. పాఠశాల భద్రత మరియు రక్షణ కొరకు ఒక కార్యాచరణ ప్రణాళిక (Plan of Action) ఉండాలని డిమాండ్ చేసింది. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు సలహాదారులవంటి సురక్షిత వివిధ భాగస్వాములతో సంప్రదించి పాఠశాల కోసం ఫ్రేమ్‌వర్కును అభివృద్ధి చేస్తున్నారు.

***జాగో, బద్లో, బోలో (Jaago Badlo Bolo) :***

తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ (Department) పిల్లలపై జరిగే లైంగికదాడి (Child abuse)కి వ్యతిరేకంగా పోలీస్ డిపార్ట్‌మెంట్‌తో కలిసి POSCO యాక్ట్ (Act) గురించి 'జాగో బద్లో బోలో' అనే ప్రచార కార్యక్రమాన్ని సంవత్సరంపొడుగునా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించేలా దీనికి అనుగుణంగా ఉపాధ్యాయులకు మరియు ప్రధానోపాధ్యాయుకు శిక్షణ ఇచ్చారు.

ఆదర్శవంతమైన పరిస్థితులలో ప్రతిపాఠశాల ఒక కౌన్సిలర్‌లను నియమించవచ్చు, కౌన్సిలర్‌ల లభ్యత లేకపోవడంవల్ల నియమించకపోవచ్చు. ఇటువంటి పరిస్థితులలో పాఠశాలలో మొదటిదశ కౌన్సిలర్‌లుగా ఉండటానికి ఉపాధ్యాయులను సెన్సిటైజ్ చేయవచ్చు. ఇది అన్నివేళల సాధ్యం. విద్యార్థులలో ఏదైనా కలవరపెట్టే ప్రవర్తనను గుర్తించడానికి మరియు వారితో సమయం గడపడంకోసం ఈ ఇంటిగ్రేటెడ్ ఉపాధ్యాయ శిక్షణా కార్యక్రమం కింద ఉపాధ్యాయులకు కౌన్సిలింగ్, పోక్సో చట్టం యొక్క నిబంధనలు, జెజెచట్టం, పాఠశాల భద్రతా మార్గదర్శకాలు, హెల్ప్‌లైన్ మరియు అత్యవసర నెంబర్‌లు, ఫిర్యాదులకు డ్రాప్‌బాక్స్ మొదలైనవాటిపై శిక్షణ ఇస్తున్నారు. 1 నుండి 12 తరగతులున్న అన్ని పాఠశాలల్లో ఒక్కో ఉపాధ్యాయునికి రూ.1000 చొప్పున అందిస్తున్నారు. అలాగే ప్రతి పాఠశాల భద్రతకు సంబంధిన హెల్ప్‌లైన్ అత్యవసర నంబర్లు మరియు సంప్రదింపు వ్యక్తుల పేర్లతో కూడిన ఒక బోర్డును ప్రదర్శించాలి. దీనికోసం ప్రతి పాఠశాలలకు రూ.500 చొప్పున అందిస్తున్నారు.

***రంగోత్సవ్ (Rangotsav) :***

ఇది దేశంలోని యువ అభ్యాసకులలో సాంస్కృతిక వైవిధ్యంపై అవగాహన పెంపొందించడానికి మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ MHRD రూపొందించిన కార్యక్రమం. ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా పాఠశాలలు ఎంతో ఉత్సాహంగా ఇందులో పాల్గొన్నాయి. సాంస్కృతిక కార్యక్రమాల సేకరణ ఉంది. ఇందువల్ల ప్రతి విద్యార్థి వివిధ సంస్కృతుల అందాన్ని ఆస్వాదించ గలుగుతున్నాడు. రంగోత్సవ్ సాంస్కృతిక పక్షం, 2018 డిసెంబర్ 7 నుండి 21 వరకు నిర్వహించబడింది. విద్యార్థులు, ఉపాధ్యాయులకు మరియు ఇతర భాగస్వాములకు (non Judgemental) ప్లాట్‌ఫాంగా వారిని పాల్గొనడానికి ప్రోత్సహిస్తుంది. రంగోత్సవ్ యొక్క ముఖ్య లక్ష్యాలు.

SCERT TELANGANA

- పాఠశాల వాతావరణాన్ని కళ మరియు సంస్కృతి యొక్క వివిధ కార్యకలాపాల ద్వారా ఉత్సాహభరితమైన మరియు ఆహ్లాదకరమైన ప్రదేశంగా మార్చడం మరియు విద్యార్థులతో సహా పాఠశాల సమాజంలోని ప్రతి సభ్యుడు కళాత్మక ప్రతిభను మరియు సృజనాత్మకతను ప్రదర్శించడానికి తగిన వేదికను అందించడం.
- ఉపాధ్యాయులు మరియు ఇతర సిబ్బంది భారతదేశం యొక్క గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని మరియు భిన్నత్వాన్ని వారి వయస్సు తగ్గరీతిగా బహిర్గతం చేసి ప్రదర్శిస్తారు. తద్వారా దేశంలోని వివిధ రకాల సంస్కృతులు, భౌగోళికతలు, భాషలు, ఆహారం మరియు ఆచారాలను అర్థం చేసుకోవడం మరియు అభినందించడానికి వీలు కల్పిస్తుంది.
- ఏక్ భారత్ శ్రేష్ఠభారత్ లక్ష్యాలను సాధించడానికి చక్కటి ప్రణాళికతో కూడిన కార్యకలాపాల ద్వారా జాతీయ సమైక్యత స్ఫూర్తిని ప్రోత్సహించడం.
- రంగోత్సవ్ తరువాత కూడా పాఠశాల దినచర్యలో సెషన్ అంతటా ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ప్రోత్సహించడానికి నిరంతర సాధన ప్రోత్సహించబడింది.
- రంగోత్సవ్‌కు ప్రతిస్పందన అపారమైనది మరియు పాఠశాలలు పూర్తిగా ఆహ్వానించదగినది.
- దేశవ్యాప్తంగా పాఠశాలల విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు సాంస్కృతిక ద్వారాలు తెరవడానికి ప్రయత్నాలు చేశారు. ఫలితంగా దేశవ్యాప్తంగా కళాత్మక ప్రతిభను ప్రదర్శించారు.
- భాషా సంఘం (Bhasha Sangam) మరియు ఇతర పాఠశాల స్థాయి కార్యకలాపాలతో పాటు రంగోత్సవ్‌లో భాగంగా జాతీయస్థాయిలో పిల్లల అసెంబ్లీ మరియు ఇంటిగ్రేషన్ క్యాంపు, జాతీయస్థాయి జానపద నృత్యం, జాతీయస్థాయి రోల్‌ప్లే, కళాఉత్సవ్, సంగీత్ కళా సంగం మరియు ఇంటర్ స్కూల్ బ్యాండ్ పోటీలను నిర్వహించారు.

### *పాఠశాల ఆధారిత మదింపు (School Based Assessment) - వార్షిక సాధనాసర్వే :*

(వార్షిక అచీవ్‌మెంట్ సర్వే) అభ్యసన ఫలితాలను నిష్పాక్షికంగా అంచనా వేయడానికి ఈ విభాగం ఇప్పటికే బాహ్య మూల్యాంకనం అయిన నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే (ఎన్ఏఎస్)ను క్రమం తప్పకుండా నిర్వహించే ప్రక్రియను ప్రారంభించింది. అందరు వాటాదారులతో వివరణాత్మక మరియు సూక్ష్మ పరస్పర చర్చల ద్వారా దీనిని అభివృద్ధి చేశారు. 2017-18లో నిర్వహించిన NAS ఫలితాలు ఇప్పటికే ప్రజాక్షేత్రంలో అందుబాటులో ఉన్నాయి.

ఇంకా 2017లో 2.2 మిలియన్ల మంది విద్యార్థులకు నిర్వహించిన NAS సర్వే నుండి సేకరించిన సాక్ష్యాల ఆధారంగా మరియు NCERT చేత నిర్దేశించబడిన అంశాల (Interventions) ఆధారంగా పైలట్‌సర్వే అభ్యసన ఫలితాలను మెరుగుపరచడానికి ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించారు. ఎలిమెంటరీ స్థాయిలో 2019లో అభ్యసన ఫలితాలను అంచనా వేయడానికి పైలెట్ ప్రాజెక్టును పాఠశాల స్థాయిలో మదింపును నిర్వహించాలని నిర్ణయించారు. ఇది విద్యార్థుల గుణాత్మక మరియు బెదిరింపులేని మూల్యాంకన ప్రక్రియగా ఉండాలి.

పాఠశాలల్లో ఆశించిన అభ్యసన ఫలితాల సాధనకు పరిమాణాత్మక మరియు గుణాత్మక మూల్యాంకన పద్ధతులు సంబంధిత పాఠశాలలు బాహ్యమూల్యాంకనానికి చాలా ముఖ్యమైనవి. ఈ రెండు మూల్యాంకనాలు అవసరం మరియు ఒక తార్కిక కొనసాగింపును కలిగిఉన్న ముఖ్యమైనవని భావించాలి.

SCERT TELANGANA

### *యూత్ క్లబ్ మరియు ఎకో క్లబ్ (Constitution of youth club & Eco Club) :*

జీవన నైపుణ్యాలను పెంపొందించడానికి ఆత్మగౌరవాన్ని పెంపొందించడానికి ఆత్మవిశ్వాసం మరియు స్థితిస్థాపకతను పెంపొందించడానికి మరియు భయం, ఒత్తిడి, సిగ్గు వంటి ప్రతికూల భావోద్వేగాలను ఎదుర్కోనటానికి పాఠశాలల్లో యూత్‌క్లబ్‌లు ఒక సాధనం. అర్థవంతమైన పర్యావరణ కార్యకలాపాలు మరియు ప్రాజెక్టలలో విద్యార్థులు పాల్గొనడానికి పాఠశాలల్లోని ఎకోక్లబ్‌లు, చేపట్టడానికి ఉపయోగపడతాయి. దీని ద్వారా విద్యార్థులు వారి తల్లిదండ్రులను మరియు పొరుగు సంఘాలను ప్రభావితం చేయడానికి మరియువారిలో పర్వావరణ ప్రవర్తనను ప్రోత్సహించి నిమగ్నం చేయగల వేదిక ఇది సిలబస్ లేదా పాఠ్యాంశాల పరిమితికి మించి పర్యావరణ భావనలు మరియు చర్యలను అన్వేషించడానికి విద్యార్థులను శక్తివంతం చేస్తుంది.

పై విషయాలను దృష్టిలో ఉంచుకుని అన్ని పాఠశాలలు విద్యార్థుల కోసం యూత్ ఎకోక్లబ్‌లను ఏర్పాటు చేస్తాయి. ఇక్కడ వారు పాఠశాల సమయం తరువాత మరియు సెలవుల్లో చర్చలు, సంగీతం, కళలు, క్రీడలు, పఠనం, మరియు శారీరక వ్యాయామం వంటి కార్యకలాపాలలో పాల్గొనడానికి సహాయపడతాయి. ఆదర్శపాఠశాలల మౌలిక సదుపాయాలు, ఆటమైదానాలు క్రీడా పరికరాలు మరియు గ్రంథాలయాలను ఉపయోగించడంలో ఇవి సహాయపడతాయి. ఇవి విద్యార్థులకు అభిరుచులు, నైపుణ్యాలు మరియు ఆసక్తులను అభివృద్ధి చేయటానికి సహాయపడతాయి. లేకపోతే వారు అన్వేషించలేరు. యువత మరియు పర్యావరణ క్లబ్‌కోసం ఒక పాఠశాలలకు ఎలిమెంటరీ స్థాయిలో సంవత్సరానికి రూ. 15,000 ఆర్థిక సదుపాయం అందిస్తుండగా సెకండరీ స్థాయిలో ప్రతిపాఠశాలకు రూ. 25,000 చొప్పున అందిస్తున్నారు.

### *ట్రాన్స్‌పోర్ట్ మరియు ఎస్కార్ట్ సౌకర్యం (Transport and Escort Facility) :*

రవాణా మరియు ఎస్కార్ట్ వసతులు (Transport and Escort Facility): ఈ స్కీము ఎలిమెంటరీ పాఠశాలలోని తరగతులు 1–8 లోని ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు (CWSN) రవాణా మరియు ఎస్కార్ట్ సౌకర్యాన్ని సమకూరుస్తుంది. భూమి లభ్యత సమస్యగా ఉన్న పట్టణ ప్రాంతాలు, మారుమూల ప్రాంతాలు, అతితక్కువ జనాభా ఉన్న ప్రాంతాలు మరియు అణగారిన సమూహాలకు చెందిన ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు CWSN కు ఈ పాఠశాలలు అందుబాటులో (Access) లేవు. ఇటువంటి పిల్లలకు ఎస్కార్ట్ సౌకర్యాలు కల్పిస్తున్నారు. పట్టణ ప్రాంతాలలో భూమి లభ్యత తక్కువగా ఉండడం వల్ల పాఠశాలలను తెరవడం సమస్యగా ఉండడం, తక్కువ జనాభా గల ప్రాంతాలు పాఠశాలలు లేని పట్టణ ప్రాంతాలు అణగారిన పిల్లల సౌకర్యార్థం 1–8 తరగతుల విద్యార్థికి ఇచ్చే రూ. 3000ను రూ. 6,000గా పెంచారు. దీనిని దూరం, భూభాగం మరియు రవాణాసౌకర్యం యొక్క రకాన్ని బట్టి వాస్తవంగా అయ్యేఖర్చుబట్టి నిర్ధారించారు.

### *ఉచిత యూనిఫామ్‌లు మరియు పాఠ్యపుస్తకాలు (Free Uniform and Textbooks) :*

ప్రభుత్వ పాఠశాలల్లోని ఎస్సీ, ఎస్టీ, బిపిఎల్ కుటుంబాలకు చెందిన బాలికలు మరియు పిల్లలందరికీ రెండు సెట్ల యూనిఫారాలకోసం సమగ్రశిక్షా కింద కేటాయింపులను ఎనిమిదో తరగతి వరకు ఒక్కొక్కరికి సంవత్సరానికి రూ. 400 నుండి రూ. 600గా పెంచారు. ఈ సేవలను వినియోగించుకోవడం ద్వారా బడి తమదే, మేము బడికి యజమానులం అనే భావనను పెంపొందించడంలో భాగంగా యూనిఫారాలను అందిస్తున్నారు.

SCERT TELANGANA

పాఠ్య పుస్తకాలను సముచితంగా ఉపయోగించడం అనేది పాఠశాలలో అందించే నాణ్యమైన విద్యకు సూచిక. అందువల్ల లేఅవుట్ మరియు రూపకల్పన టెక్స్ట్ మరియు కవర్, కాగితం పరిమాణం మరియు లక్షణాలు, సిరా, ముద్రణ మరియు బైండింగ్ మొదలైన వాటితో సహా పాఠ్యపుస్తక రూపకల్పన సంస్కరణ గణనీయమైన ప్రభావాలను కలిగి ఉంది. రాష్ట్ర పాఠ్యాంశాలను ప్రవేశపెట్టాలని కోరుకునే మదరసాలతో సహా ప్రభుత్వ/స్థానిక సంస్థ మరియు ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలల్లోని పిల్లలందరికీ పాఠ్యపుస్తకాల వార్షిక కేటాయింపును ఒక్కొక్కరికి ప్రాథమిక పాఠశాల స్థాయిలో రూ. 150 నుండి రూ. 250 ప్రాథమికోన్నత పాఠశాల స్థాయిలో వార్షికంగా ఒక్కొక్కరికి రూ. 250 నుండి రూ. 400గా కేటాయిస్తున్నారు. గిరిజన విద్యార్థులు రాష్ట్ర భాష మరియు ఆంగ్లభాషకు మారడానికి వీలుగా బ్రిడ్జింగ్ మెటీరీయల్ కోసం ప్రాథమిక స్థాయిల్లో 1 మరియు 2 తరగతుల పాఠ్యపుస్తకాలకు రూ. 200 వరకు వినియోగించవచ్చు.

### *CRCs బలోపేతం MOBILITY SUPPORT to CRCs :*

పాఠశాలలు మరియు ఉపాధ్యాయులకు శిక్షణ మరియు పాఠశాలల్లో మద్దతు కోసం క్లస్టర్ రిసోర్స్ సెంటర్లు (CRCs) అత్యంత క్లిషమైన యూనిట్లు. మెరుగైన పాఠశాలల పనితీరుకోసం విద్యా సమస్యలు మరియు రూపకల్పన వ్యూహాలను చర్చించడానికి CRCs క్రమం తప్పకుండా సందర్శించడం మరియు నెలవారీ సమావేశాలను నిర్వహించడం అవసరం. మౌళిక సదుపాయాలు మరియు సౌకర్యాలను పరిశీలించడానికి తరచూ పాఠశాలల తనిఖీ (Perciodic Suervision) మరియు పర్యవేక్షణ జరపడం పరిపాలనా అంశాలలో క్లిష్టమైనవి.

వీటితోపాటు ఉపాధ్యాయులు నిరంతర వృత్తిపరమైన అప్‌గ్రేడేషన్ (Professin Upgradation) కొరకు విద్య మరియు పాఠ్యసహకారాన్ని (Curricular Support) అభివృద్ధి చేయాలి. ఈ సందర్భంలో క్లస్టర్ రిసోర్స్‌కోర్డినేటర్ పాఠశాలలను సందర్శించి తమ పరిధిలోని కనీసం రెండు నెలలకు ఒకసారి పాఠశాలల్లో విద్యాసహాయాన్ని అందించాలి. మరియు ఒక సాధారణ (ఫ్లాట్‌ఫాం) వేదికపై MHRD రిపోర్టింగ్ ద్వారా పంచుకోవలసిన నివేదికలను పంపాలి.

### *మండల వనరుల కేంద్రం నివేదిక :*

మండల వనరుల కేంద్రాలు విద్యా వనరుల కేంద్రాలుగా వాస్తవరూపం దాల్చవలసి ఉంది. వాటి పాత్ర విధులను విద్యాపరంగా మరల్చాల్సి ఉంటుంది. ఇవి పాఠశాలలోని విద్యాపరమైన సమస్యలను పరిష్కరించడానికి, వాటిని అధ్యయనం చేసి వ్యూహాలను రూపొందించే వనరుల కేంద్రంగా ఉండాలి.

మండల రిసోర్స్ పర్సన్స్‌కు అవసరమైన శిక్షణను ఇచ్చి, వారిని సమర్థవంతంగా ఉపయోగించుకోవాలి. సమీకృత ఉపాధ్యాయ శిక్షణా కార్యక్రమం ద్వారా విద్యాశాఖలోని వివిధ వర్గాలు అనగా ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, మండల మరియు క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్‌ను ఒక వేదికపై తీసుకొని వచ్చి వారికి సంబంధించిన ప్రత్యేకమైన పాత్రలు, బాధ్యతల గురించి ఒకే రకమైన అవగాహన కల్పించాలి. శిక్షణలో నేర్చుకొన్న వాటిని తరగతిగదులలో సరియైన విధంగా అమలు పరస్తున్నారో లేదో పరిశీలించడానికి మండల రిసోర్స్ పర్సన్స్ క్రమంగా పాఠశాలలకు వెళ్ళి నిరంతరం పర్యవేక్షణ చేయాల్సి ఉంటుంది. వారు వారి పర్యవేక్షణ నివేదికను మొబైల్ యాప్ ద్వారా కేంద్ర సర్వర్‌కు పంపాలి. పర్యవేక్షకులు పంపిన సమాచారాన్ని కేంద్ర సర్వర్ సంకలనం చేసి ఏవైనా తేడాలున్నటైతే అట్టి నివేదికను అవసరమైన చర్యకోసం తిరిగి పంపుతుంది.

SCERT TELANGANA

**పాఠశాల యాజమాన్య కమిటీ శిక్షణ :**

పాఠశాల యాజమాన్య కమిటీ (SMC) సభ్యుల శిక్షణ క్లస్టర్ రిసోర్స్ కో-ఆర్డినేటర్లు (CRC) నిర్వహించాలి. రాష్ట్ర పభుత్వం తెలియజేసే తేదీలలో ఒక విద్యా సంవత్సరంలో నాలుగు త్రైమాసిక సమావేశాలు నిర్వహించడానికి, నిర్వహించిన సమావేశాల త్రైమాసిక నివేదికలు అప్‌లోడ్ చేయడానికి అలాగే పాఠశాలలో చేపట్టే వివిధ కార్యకలాపాలకు మద్దతు ఇవ్వాలి. ప్రతి ఎలిమెంటరీ, సెకండరీస్థాయి పాఠశాలలకు సవంత్సరానికి రూ. 3000 వరకు, ఆయా పాఠశాలల నిర్ధిష్ట ప్రణాళికలకు లోబడి అందిస్తారు.

**సమగ్రశిక్షా యొక్క లోగో ప్రదర్శన (Display of logo of Samagra Shiksha) :**

లోగో అనేది ఒక పథకం యొక్క దృష్టి కోణం మరియు ఆశయానికి చిహ్నం. ఇది పాఠశాలకు, విద్యార్థికి మరియు సమాజానికి మధ్య స్ఫూర్తిని పెంపొందించడానికి సహాయపడుతుంది. ఇంతకుముందు పాఠశాల గోడలపై పెయింట్ చేసిన SSA లోగో కమ్యూనిటీచేత స్వీకరించబడి, పాఠశాలలను గుర్తించడానికి ఉపయోగపడింది. అందువల్ల అన్ని పాఠశాలల ప్రాంగణాలలో లోగోను ప్రముఖంగా ప్రదర్శించడం చాలా ముఖ్యం. సమగ్రశిక్ష లోగోతోపాటు ఈ పథకం కింద అందించే పాఠ్యపుస్తకాలు, ఉచిత యూనిఫాంలు మొదలైన వాటిని పాఠశాలలోని గోడమీద పెయింటింగ్స్ లేదా డిస్‌ప్లే బోర్డుల ద్వారా ప్రదర్శించాలి. లోగో డిజైన్ MHRD చేస్తుంది..

**విశ్వసనీయసమాచారం, జవాబుదారీతనం మరియు అవార్డులు :**

**UDISE :** దేశంలోని అన్ని పాఠశాలల సమాచారాన్ని UDISE ద్వారా సేకరిస్తారు. 2018-2019 నుండి UDISEని నవీకరించడానికి మరియు కొత్త ఆన్‌లైన్‌ను పరిచయం చేయడానికి మరియు క్రమంగా వాస్తవ సమయం (Real time) డేటాను సేకరించే దిశగా కదులుతుంది. UDISE అప్లికేషన్, డేటా సేకరణతోపాటు ఈ కింది లక్షణాలను కలిగి ఉంటుంది.

1. డేటా అనలిటిక్స్ మరియు డెటా విజువలైజేషన్‌తో కూడిన డాష్‌బోర్డును అభివృద్ధి చేస్తారు. ఇది సంవత్సరాలుగా ఉన్న పోకడలను (trend) అధ్యయనం చేయడానికి మరియు వృద్ధిని పర్యవేక్షించడానికి సమయశ్రేణిడేటా (time series data) సమకూరుస్తుంది ఇంకను కీలక పనితీరు సూచికలలో పురోగతిని ట్రాక్‌చేస్తుంది.
2. సిస్టమ్, GIS మ్యాపింగ్ మరియు పాఠశాలతో అనుసంధానిస్తారు, పాఠశాల రిపోర్ట్‌కార్డులను ఉత్పత్తి చేస్తుంది.
3. డేటా నాణ్యతను నిర్ధారించడానికి మొబైల్‌యాప్‌తో సహా మూడవ పార్టీ ధృవీకరణ కోసం ప్రత్యేక మాడ్యుల్‌ను అభివృద్ధి చేసారు. దత్తాంశ సేకరణ ప్రక్రియ జనవరి, 2019 నుండి జరుగుతుంది.

ఎలిమెంటరీ విద్యారంగంలో నమోదుచేయబడిన వినూత్న ఆలోచనలు, విజయగాథలను ప్రజలు, మీడియా, లబ్ధిదారులు, ప్రభావితులు, ప్రపంచ విద్యా వేత్తలు వీక్షించడానికై ఈ డిజిటల్ వేదిక ఏర్పడింది.

SCERT TELANGANA







### *పనితీరు గ్రేడింగ్ సూచికలు (PGI) :*

పాఠశాల విద్యకు చెందిన మొత్తంపై 70 సూచికలతో రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత కేంద్రాలను వాని పనితీరు ఆధారంగా గ్రేడింగ్ చేయడానికి PGI ఉంది.

1. సూచికలు రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలను గ్రేడ్ చేస్తుంది. ఇది ఒకటి కంటే ఎక్కువ రాష్ట్రాలు / కేంద్రపాలిత ప్రాంతాలు ఒకే గ్రేడును పొందే వీలు కల్పిస్తుంది. అందువల్ల మొత్తం 36 రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలు అంతిమంగా అత్యున్నత స్థాయికి చేరుకుంటాయి. ఆన్‌లైన్ నియామకం మరియు ఉపాధ్యాయుల బదిలీ, విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల ఎలక్ట్రానిక్ హాజరు వంటి కొన్ని పద్ధతులను అవలంభించడానికి, రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలను ప్రోత్సహించడానికి సూచిక ఒక సాధనంగా భావించబడింది.

2. మొత్తం 70 సూచికలను రెండు విభాగాలుగా విభజించారు. అవి ఫలితాలు మరియు పాలన ప్రక్రియలు ఈ మొదటి వర్గాన్ని నాలుగు క్షేత్రాలుగా విభజించారు. అవి అభ్యసనఫలితాలు, అందుబాటులో ఫలితాలు, మౌలికసదుపాయాలు, సమానత్వ మరియు ఫలితాలు, రెండవ వర్గం గవర్నెన్స్ ప్రక్రియల గురించి ఉంది. ఇది హాజరు, ఉపాధ్యాయ సంపూర్ణత, పరిపాలనా సమర్థత, శిక్షణ, జవాబుదారితనం మరియు పారదర్శకతను కలిగి ఉంటుంది.

3. పిజిఐ మొత్తం 1000 పాయింట్లు కలిగి ఉంటుంది. ప్రతి సూచికకు 20 లేదా 10 పాయింట్లు కేటాయిస్తారు.

### *షాగున్ పోర్టల్ (Shagun Portal) :*

18వ జనవరి, 2017న గౌరవనీయ మానవవనరుల అభివృద్ధి మంత్రి షాగున్ పోర్టల్ www.seshagun.nic.in ను ప్రారంభించారు. ఇది రెండు విభాగాలు మాడ్యూలను కల్గి ఉన్నది.

SCERT TELANGANA

1. ఆవిష్కరణల రిపోజిటరీ (Repository of Innovation) మరియు

2. ఆన్‌లైన్ పర్యవేక్షణ (online monitoring)

### డిజిటల్ రిపోజిటరి :

డిజిటల్ రిపోజిటరీ, అన్ని రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలు విభిన్న పరిస్థితులలో అమలు చేస్తున్న వినూత్న మరియు విజయవంతమైన నమూనాలను ప్రదర్శించడం ద్వారా పాఠశాల విద్య గురించిన ముఖచిత్రాన్ని మార్చడానికి రూపొందించబడింది. ఇది ఈ విజయవంతమైన కార్యక్రమాలను పునరావృతం చేయడానికి మరియు విస్తృత పరచడానికి వీలుకల్పిస్తుంది. పాఠశాల విద్యలో వేగవంతమైన అభివృద్ధి కోసం కథనాలు, పురోగమనంపై దృష్టినిలిపే మంచి అభ్యాసాలతో కూడిన ఈ రిపోజిటరీ తోడ్పడుతుంది. ఈ వినూత్న పద్ధతులు, వ్యక్తి అధ్యయనాలు వీడియోలు, టెస్టిమోనియల్స్ మరియు చిత్రాల రూపంలో నమోదు చేయబడతాయి.

రాష్ట్ర ప్రభుత్వాలు, పాఠశాలలు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చిన ఆవిష్కరణలు ఈ రిపోజిటరీ ద్వారా డాక్యుమెంట్ చేయబడి, వ్యాప్తిగావింపబడతాయి. షాగున్ రిపోజిటరీలో ఉత్తమ అభ్యాసాల గురించి 296 వీడియోలు, 269 కేస్‌స్టడీస్, 151 టెస్టిమోనియల్స్ మరియు 4586 ఛాయాచిత్రాలు ఉన్నాయి.




2018-19 సంవత్సరాంతంలో డిపార్టమెంట్ తమ అన్ని పథకాలకు, వివిధ స్వయంప్రతిపత్తి సంస్థలైన ఎన్‌సిఇఆర్‌టి, ఎన్‌ఇపిఎ, సిబిఎస్‌ఇ, ఎన్‌సిటిఇ, నియోగ్, కెవిఎస్, ఎన్‌విఎస్ మరియు నేషనల్ బాల్‌భవన్ (NBB)ల కార్యకలాపాలకు ఈ రిపొజిటరీని విస్తరించాలని నిర్ణయించింది.

### పర్యవేక్షణ :

రాష్ట్రస్థాయి పనితీరు, దాని అభివృద్ధిని కీలక విద్యా సూచికల ఆధారంగా, DSEL, రాష్ట్ర మరియు కేంద్రపాలిత ప్రాంతాల విద్యాశాఖలు నిజనమయం మదింపు జరుపుటకుగాను, ఈ ఆన్‌లైన్ మానిటరింగ్ మాడ్యూల్ "షగున్" తోడ్పడుతుంది. దాని ప్రధాన విధులు – ఫండ్ వినియోగం ట్రాకింగ్, ముఖ్య విద్యా సూచికల పనితీరును అంచనా వేయడం, ఆన్‌లైన్ ప్రణాళిక మరియు లక్ష్య నిర్ధారణ (Goal Setting), నిర్ణీత పనులు మరియు ఫలితాల పర్యవేక్షణ.

బడి బయట నుండి ప్రధాన స్రవంతిలోకి చేరిన పిల్లల ఖచ్చితమైన సంఖ్య, ప్రభుత్వ పాఠశాలలు, ప్రవేటు పాఠశాలల్లో నమోదు పెరుగుదల లేదా తగ్గుదల, అభ్యసనఫలితాల మెరుగుదల కోసం వెచ్చించిన ఖర్చు, ఉపాధ్యాయ వేతనాలు వంటి కీలకంగా గుర్తించిన అంశాలతో రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రాంతాల పురోగతిని తెలిపే దత్తాంశాన్ని విశ్లేశించి, గ్రాఫిక్స్‌ను ఉత్పత్తి చేసేది ఈ పోర్టలే.

SCERT TELANGANA

**షాగునోత్సవ్ (*Shagunotsav*) :**

ప్రధాన కార్యక్రమంలో భాగంగా 2019 ఆగస్టు – సెప్టెంబరులో దేశవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి తనిఖీ చేస్తారు. ఇది జనాభాలెక్కల ఆధారిత ఆడిట్. ఇది సెప్టెంబర్ 2019లో జరుగనుంది. మొత్తం 11.85 లక్షల ప్రభుత్వ మరియు ప్రభుత్వ ద్రవ్య సహాయక (Aided) పాఠశాలల్లో దాదాపు 7 లక్షల నిస్సంబంధ ప్రాథమిక పాఠశాలలను కలుపుకొని, అన్ని రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలలో లెక్కల ఆధారిత ఆడిట్, సెప్టెంబర్ 2019లో జరుగనుంది. పాఠశాల స్థాయిలో నాణ్యత మరియు మౌలిక సదుపాయాలను అంచనావేయడానికి యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్ (UDISE) షాగున్ ప్రాజెక్ట్ మానిటరింగ్ సిస్టమ్ (PMS) మరియు పెర్మార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్ (PGI) సాధనాల ద్వారా, వివిధ పాఠశాల ఆధారిత అంశాల గురించి (Paraameters) దత్తాంశం సేకరించబడింది. ఏదేమైనా క్షేత్ర సందర్శనల ద్వారా ఇది ధృవీకరించబడలేదు. ఆశావహక జిల్లాల కేంద్రప్రభారి (Prabhari) అధికారుల నుండి వచ్చిన సమాచారం ప్రకారం చాలా పాఠశాలలను అస్సలు సందర్శించలేదని లేదా సందర్శనల సంఖ్య (Frequency) చాలా తక్కువగా ఉందని తేలింది. అందువల్ల ప్రతిపాఠశాల మౌలిక సౌకర్యాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల నిర్వహణ మరియు సమాజ భాగస్వామ్యం యొక్క సంపూర్ణత నిర్ధారించడానికి పాఠశాల ఆధారిత గణనను చేపట్టాల్సిన అవసరం ఉందని భావించబడింది.

పాఠశాల గణన పారామితులనేవి UDISE+, PGI మరియు షాగున్ ద్వారా పర్యవేక్షణా సూచికల ఆధారంగా ఉండాలి. అభ్యసన ఫలితం యొక్క అంచనా ఈ మూల్యాంకనంలో భాగంకాదు. ఎందుకంటే ఇది తదుపరి రౌండ్ NAS/స్కూల్‌బేస్డ్ అసెస్‌మెంట్లు ద్వారా నిర్వహించబడుతుంది. పాఠశాల నిర్దిష్ట అవసరాలను తీర్చేందుకుగాను సముచిత విద్యా నిర్ణయాలను, వ్యవస్థను సులభతరం చేయడానికి మరియు తగిన విధాన జోక్యాలను చేపట్టడానికి ఫీడ్‌బ్యాక్ అందించడానికి దోహద పడుతుంది. ఈ కార్యక్రమానికి సంబంధించిన మార్గదర్శకాలను 2019 ఏప్రిల్ 25న జారీ చేశారు.

## మంచిపనితీరును గుర్తించడం (Recognising good Performance)

**ఉపాధ్యాయులకు జాతీయ అవార్డులు :**

ఈ అవార్డులు 1958లో ప్రారంభమైనావి. 1960ల మధ్య నుండి సెప్టెంబర్ 5కు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ భారత మాజీరాష్ట్రపతి పుట్టినరోజు సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించేలా నిర్ణయించారు. కాలక్రమంలో ఈ అవార్డుల సంఖ్య 378కి పెరిగింది. కానీ అవార్డులు వాటి ప్రాముఖ్యతను కోల్పోతున్నాయని భావిస్తున్నారు. ఈ పథకం యొక్క మార్గదర్శకాలు 2018 సంవత్సరంలో ఇతర జాతీయ అవార్డుల పద్ధతిలో సవరించారు. ఎంపికైన కొత్త పథకం పారదర్శకంగా, నిజాయితీగా ఉండి అవార్డులు మంచి యోగ్యత, శ్రేష్ఠతలను ప్రదర్శిస్తున్నాయి.

**కొత్త పథకం యొక్క లక్షణాలు :**

1. ఉపాధ్యాయుల నుండి ఆన్‌లైన్ స్వీయ నామినేషన్లు www.mhrd.gov.in ద్వారా ఆహ్వానిస్తారు. వెబ్‌పోర్టల్‌ను అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్‌కాలేజ్ ఆఫ్ ఇండియా (ASCI) అభివృద్ధి చేసింది. మరియు మొత్తం సాఫ్ట్‌వేర్ ఎటువంటి అవాంతరాలు లేదా ఫిర్యాదులు లేకుండా సజావుగా ఉంది.

SCERT TELANGANA

2. దేశవ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయుల నుండి 6000 దరఖాస్తులు వచ్చాయి. ఈ ప్రయత్నం విజయవంతమైందని స్పష్టంగా సూచిస్తుంది.

3. సాధారణ ఉపాధ్యాయులందరూ అర్హులు మరియు కనీస సంవత్సరాల సేవ అవసరం లేదు. ఇది ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు ధరఖాస్తు చేసుకోవడానికి వీలు కల్పించింది.

4. అవార్డుల సంఖ్య 45కు క్రమబద్ధీకరించారు. తద్వారా అవార్డుల ప్రతిష్ఠతను పునరుద్ధరించారు.

5. తుది ఎంపికలో ఏ రాష్ట్రం లేదా కేంద్రపాలిత ప్రాంతం లేదా (సంస్థకు, ఆర్గనైజేషన్‌కు) కోటాలేదు. ఇది అవార్డులకోసం పోటీపడటానికి వారిని ప్రోత్సహిస్తుంది.

6. జాతీయస్థాయిలో ఒక స్వతంత్రజ్యూరీ తుది ఎంపిక చేసింది. అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతం మరియు సంస్థలు పంపిన 152 మంది అభ్యర్థుల జాబితాను జ్యూరీ సమీక్ష చేసింది. ప్రతి నామిని జ్యూరీ ముందు ప్రదర్శన ఇచ్చారు. వీటి నుండి చివరకు 45 మంది పేర్లను ఉపాధ్యాయ అవార్డుల కొరకు సిఫారసు చేసింది.

గౌరవనీయ ప్రధానమంత్రి 4 సెప్టెంబర్ 2018న తన నివాసంలో అవార్డు గ్రహీతలతో సంభాషించి, సత్కరించారు. అవార్డు పొందిన వారితో తన పరస్పర చర్చ (Interaction) గురించి కూడా ట్వీట్ చేశారు. అరవింద్ జాజ్‌వేర్ వంటి అవార్డు గ్రహీతలు జార్ఖండ్ నుండి మరియు మహారాష్ట్ర నుండి విక్రమ్ అడ్సుల్ డ్రాపవుట్లను తగ్గించడానికి మరియు నమోదును పెంచడానికి ఆనందకరమైన అభ్యసనాన్ని చేపట్టారు. గుజరాత్ నుండి రాకేశ్‌పటేల్, రాజస్థాన్ నుండి ఇమ్రాన్‌ఖాన్ వంటి ఉపాధ్యాయులు తమ పాఠశాలలను అభ్యసన నిలయాలుగా మార్చడానికి ఐసిటి మరియు పిల్లల స్నేహపూర్వక కృత్యాధార అభ్యసనానికి ఏర్పాటుచేశారు. విద్యార్థుల ప్రయోజనం కోసం పాఠశాలల మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి కర్ణాటక నుండి మిస్‌శైల ఆర్.ఎన్ వంటి ఉపాధ్యాయులు సమాజ మద్దతును సమీకరించారు. సిక్కిం నుండి కర్మచోము భూటియా నమోదు పెంచడానికి తీవ్రంగా ప్రయత్నించారు.




SCERT TELANGANA

గౌరవనీయ ఉపరాష్ట్రపతి 5 సెప్టెంబర్ 2018న విజ్ఞాన్‌భవన్‌లో అవార్డులను ప్రదానం చేశారు. ప్రతి అవార్డుగ్రహీత సాధించిన విజయాల చిత్రాలను కూడా ఈ కార్యక్రమంలో చూపించారు.



***స్వచ్ఛ విద్యాలయాల పురస్కార్ పథకం స్వచ్ఛ తమ పాఠశాలలకు పురస్కార ప్రదానం :***

పాఠశాల విద్య మరియు అక్షరాస్యత విభాగం 2016-17లో స్వచ్ఛ విద్యాలయ పురస్కార్ (SVP) ను జిల్లా, రాష్ట్రస్థాయి మరియు జాతీయస్థాయిలో స్వచ్ఛ విద్యాలయ ఇనిషియేటివ్ యొక్క తదుపరి దశగా స్థాపించింది. ఈ అవార్డులు పాఠశాలల్లో పరిశుభ్రతవైపు ప్రవర్తన మార్పు, దీర్ఘ కాలికంగా సుస్థిరతను నిశ్చయ పరచుటకుగాను ప్రదానం చేస్తున్నారు. పాఠశాలల్లో నీటి నాణ్యత, పారిశుధ్యం మరియు పరిశుభ్రత పద్ధతులను గుర్తించడానికి, ప్రేరేపించడానికి, ఈ పథకం ఉద్దేశింపబడింది. స్వచ్ఛ విద్యాలయ పురస్కార పాఠశాలలు స్వచ్ఛందంగా ఆన్‌లైన్ మరియు వెబ్‌సైట్ కోసం మొబైల్‌యాప్ ద్వారా అవార్డుల కోసం ధరఖాస్తు చేసుకున్నాయి. 2017-18లో స్వచ్ఛ విద్యాలయ పురస్కారాని కోసం ప్రభుత్వ మరియు ప్రభుత్వ సహాయక పాఠశాలలతో పాటు, ప్రైవేట్ పాఠశాలలను ఆహ్వానించారు.

***స్వచ్ఛ విద్యాలయ పురస్కార్, 2017-18 :***

SVP 2017-18, పాఠశాలల నుండి అధిక స్పందనను పొందింది. స్వచ్ఛ విద్యాలయ పురస్కార్ 2017-18 కోసం 6, 15, 152 పాఠశాలలు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నాయి. ఇది అంతకు ముందు సంవత్సరంలో పాల్గొన్న పాఠశాలల కంటే రెట్టింపు సంఖ్య. జాతీయస్థాయి అవార్డుల పరిశీలనకోసం రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలు 727 పాఠశాలలను షార్ట్‌లిస్ట్ చేశాయి. పునః ధృవీకరణ మరియు క్షుణ్ణమైన వడపోత తరువాత అగ్రస్థానంలో నిల్చిన 52 పాఠశాలలకు SVP 2017-18 జాతీయ అవార్డులు లభించాయి. మొదటి నాలుగు రాష్ట్రాలు పుదుచ్చేరి, తమిళనాడు, గుజరాత్ మరియ ఆంధ్రప్రదేశ్ మరియు 9 ఉత్తమ జిల్లాలుగా పాండిచ్చేరి, శ్రీకాకుళం, చండీఘర్, హిసార్, కారైకల్, లాతూర్, నెల్లూరు, దక్షిణ గోవా మరియు వడోదరలకు, గుర్తింపు ధృవీకరణ పత్రాలు తేది 18-9-2018న జరిగిన ఉత్సవంలో అందజేసారు.



SCERT TELANGANA

### పురస్కారాలకు ఎంపిక విధానం :

(1) నీరు (2) టాయిలెట్ (3) సబ్బుతో చేతులు కడుక్కోవడం (4) ఆపరేషన్స్ మరియు నిర్వహణ (5) ప్రవర్తన మార్పు మరియు సామర్థ్యం పెంపు అనే ఐదు ఉప విభాగాలలో వారు పొందిన స్కోర్‌ల ఆధారంగా (అవార్డుల) పురస్కారాల కోసం పాఠశాలల ఎంపిక జరుగుతుంది. జాతీయ అవార్డుకు ఎంపికైన ఉత్తమ పాఠశాలలకు గుర్తింపు ధృవీకరణ పత్రంతోపాటు ఇచ్చే అదనపు రూ.50000/- స్కూల్ గ్రాంటుగా పాఠశాలల్లో పారిశుధ్యం, పరిశుభ్రత పరిస్థితులను కొనసాగించడానికి మరియు మెరుగుపరచడానికి ఉపయోగపడుతుంది. స్వచ్ఛ విద్యాలయ పురస్కారం కోసం పాల్గొన్న ఉత్తమ రాష్ట్రాలు మరియు అగ్ర జిల్లాలను కూడా గుర్తించారు.

### రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలు ఉత్తమ పద్ధతులు :

నలికలి కర్నాటక:- 'నలికలి' అంటే బహుళ తరగతి గదుల్లో ఆనందరకమైన మరియు ఉత్తేజకరమైన వాతావరణంలో పిల్లలు చదువడం, రాయడం మరియు సృజనాత్మకతను పెంపొందించడం కోసం అభ్యసిస్తారు. 2009-10లో నలికలిని కర్నాటకలోని అన్ని ప్రభుత్వ కన్నడ మీడియం పాఠశాలల్లో 1వ మరియు 2వ తరగతులకోసం ప్రవేశపెట్టారు. అభ్యసన ప్రక్రియలో విద్యార్థులు చురుకుగా పాల్గొంటారు. ఇది ఉపాధ్యాయుని యొక్క భారాన్ని తగ్గిస్తుంది. తరగతిగది గరిష్ఠంగా ఉంటుంది. పరీక్ష వత్తిడి/ఆందోళనలేదు. పిలలు సహజ కుతూహలం, గతిశీలత, అన్వేషణలను దారిన పెట్టడానికి ఇందులో అవకాశం ఉంటుంది. తరగతి గది కార్యక్రమాల యొక్క నలికలి పద్ధతి, ఉపాధ్యాయునికి ఎక్కువ స్వేచ్ఛను ఇవ్వడంతోపాటు, విద్యార్థి స్నేహపూర్వకంగా మరియు ఆనందంగా నేర్చుకోవడానికి సరైన వాతావరణాన్ని సృష్టిస్తుంది. పరస్పర చర్చ (ఇంటరాక్టివ్) పద్ధతిలో వయస్సు వారీ సామర్థ్యాలకు అనుగుణంగా నిర్వహించే సమూహాలలో అభ్యసనం క్రమ పద్ధతిలో జరుగుతుంది. పిల్లలు ఒక సామర్థ్యానికి చెందిన అంశాల గురించి సాధికారతను సాధించిన పిదప మరొక సామర్థ్య సమూహ అభ్యసనానికి వెళతారు. పాటలు, ఆటలు, సర్వేలు, కథ చెప్పడం, విద్యాబొమ్మల వాడకం మెరుగైన బోధన అభ్యసన సామాగ్రి ద్వారా బోధన జరుగుతుంది. ఇవన్నీ ఉపాధ్యాయులే తయారు చేస్తారు. విద్యార్థులను సమూహంలోని తోటి వారి ద్వారా నేర్చుకోవడం అనియత రీతిలో జరిగినప్పుడు వారు దానిని ఎక్కువసేపు గుర్తుంచుకునే అవకాశం ఉంది. కనీస స్థాయిలో నేర్చుకునే భారాన్ని కనీసస్థాయికి తగ్గించి, కనీస అభ్యసన స్థాయిల్లో సంపూర్ణ ప్రావీణ్యాన్ని పొందుటకు ఉపయోగపడుతుందని విశ్వసిస్తుంది.

### గణిత కళిక ఆందోళన (GKA) - కర్ణాటక :

కర్ణాటక రాష్ట్రంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు, విద్యార్థుల్లో సంఖ్యానైపుణ్యాలను వృద్ధి పరచుటకు, గణిత బోధనను సులభతరం చేయుటకు గణితాభ్యసన ఉద్యమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది. పాఠశాలలో భవిష్యత్ అభ్యసనానికి, గణితం ఒక ఆధార భూతమైన విషయంగా విస్తృతంగా విశ్వసిస్తున్నారు. గణిత భావనలను గుడ్డిగా అన్వయించడం కాకుండా, కృత్యాధార - సృజనాత్మక ఉపగమం ద్వారా అవగాహన, సమవయస్కుల అభ్యసనం ద్వారా పిల్లలలో గణిత అభ్యసన అంతరాలను తగ్గించుటకు ఉద్దేశించిన ఒక నమూనా ప్రోద్భలక కార్యక్రమం దైనందిన జీవితంలో గణిత సమస్యలనుగురించిన ఆలోచనా స్పష్టతతోపాటు వాటి పరిష్కారసామర్థ్యాన్ని ఇది ప్రోత్సహిస్తుంది. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకుగణిత బోధనాభ్యసన సామగ్రి (TLM)ని అందించడంతోపాటు,

SCERT TELANGANA

అందులో పనిచేసే ఉపాధ్యాయులకు శిక్షణను, మద్దతును అందిస్తూ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. కర్నాటక రాష్ట్ర విద్యా ప్రణాళిక (Curriculum)లో పొందు పరచిన సామర్థ్యాల అభ్యసనాన్ని సులభతరం కావించేలా బోధనాభ్యసన సామగ్రి (TLM)ని రూపొందించారు. టాబ్లెట్‌పై ఆండ్రాయడ్ బేస్ట్ అప్లికేషన్ ఉపయోగించి అభ్యసన ఫలితాలను మాపనం చేయడానికి, పిల్లల అభ్యసనాన్ని మదింపు చేయడం జరుగుతుంది. గణిత అభ్యసన ఫలితాలలో నాణ్యతను పెంపొందించుటకు ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలకు ఇది అనుబంధంగా ఉంటుంది.

## కృత్యాధార అభ్యసనం (ABL):

తరగతిగది సంస్కరణమీద దృష్టి సారించి **ఆనందలహరి అభ్యసన** మూలంగా రూపొందించబడింది. ఇది వ్యక్తిగత అభ్యాసాన్ని ఆసక్తికరంగా మరియు ఇంటరాక్టివ్ పద్ధతిలో జరిపిస్తుంది. రిషివ్యాలీ గ్రామీణ విద్యాకేంద్రం అనే స్వచ్ఛంద సంస్థ రూపొందించిన కార్యక్రమం ఆధారంగా ఆనందకరమైన అభ్యసన కార్యక్రమాలు మరియు విస్తృత ఉపాధ్యాయ శిక్షణలు రూపుదాల్చింది. తరగతిగదిలోని కృత్యాధారఅభ్యసనంలో ఉపాధ్యాయుడు సౌకర్య కర్తగా మారిపోయాడు. తరగతిలో ఉపన్యాసం ఇవ్వడు లేదా మొత్తం తరగతి యొక్క అభ్యసనాన్ని ఏకరీతి నమూనాలో నిర్దేశించడు. కృత్యాధార అభ్యసనం తరగతి గదులలో పిల్లలు వారి వయస్సుకి తగిన గ్రేడ్‌తో సంబంధం లేకుండా వారి అభ్యసన స్థాయిల ప్రకారం కలిసి కూర్చుంటారు.

కృత్యాధార అభ్యసనం తరగతి గదిలో అనేక రకాల కార్డులు మరియు సామాగ్రి ఉన్నాయి. ఇవి వివిధ స్థాయిలలో పిల్లలలో నిర్మాణాత్మక అభ్యసన ప్రక్రియను ప్రారంభిస్తాయి. పిల్లలు చిన్న వయస్సులోనే స్వతంత్ర నిర్ణయాలు తీసుకోవడం నేర్చుకుంటారు. రోజువారీ కార్యచరణ కార్డును ఎంచుకోవడం నుండి వారి స్వంత హాజరును గుర్తించడం వరకు నిర్ణయం తీసుకుంటారు.

కృత్యాల నిర్వహణకు పిల్లలు స్వతహాగా ట్యాబ్‌లను ఉపయోగిస్తారు.

### *సప్నోంకి ఉడాన్ (Sapnonki Udaan) ప్రోగ్రాం :*

### *సంచార పాఠశాల ద్వారా బడి బయటి పిల్లలను చైతన్య పరిచే కార్యక్రమం – ఉత్తరాఖండ్ రాష్ట్రం*

బడిబయట ఉన్న పిల్లలను సంచార పాఠశాలల ద్వారా విద్యావంతులను చేయుటకు ఉత్తరాఖండ్ రాష్ట్రం చేపట్టిన పథకం మెరుగైన, నాణ్యమైన విద్యనందించుటకుగాను విద్యాహక్కు చట్టం (2009) పూర్వసమీక్షలో భాగంగా, ప్రజల్లో అవగాహన కల్పించేందుకు, అలాగే ప్రేరణ కల్పించేందుకు బహుళార్థ సాధక వాహనాలను వినియోగిస్తూ సంచార పాఠశాల సౌకర్యం కల్పించారు. యంత్రణాలక్ష్యాల సాధనకు మరియు అవగాహన కల్పించుటకుగాను ఈ వాహనాలలో వివిధ రకాలైన అభ్యసనా సామగ్రి, మల్టీ మీడియా వ్యవస్థతోపాటు అర్హులైన వ్యక్తులు కూడా ఉంటారు. ఈ పథకం యొక్క అశయమేమిటంటే బడిబయట ఉన్న పిల్లలను గుర్తించి వారిని ప్రధాన స్రవంతిలోకి చేర్చటం. దీనికిగాను ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, బడిబయటి పిల్లలను గుర్తించి వారి వయసుకు తగిన ప్రత్యేక శిక్షణ ఇచ్చి ఇరుగుపొరుగు పాఠశాలల్లో నమోదు చేయించాలి. స్థిరంగా ఒక చోటనే నివాసం ఉండని పిల్లల విద్యావసరానికి పరిష్కారంగా వారిని పాఠశాలవైపు ఆకర్షించుటకు మరియు వారి తల్లిదండ్రుల్లో ప్రేరణ కలిగించేందుకు ఈ పథకం తోడ్పడుతుంది.



SCERT TELANGANA

## బహుభాషా విద్య (MLE) ఒడిశా :

పిల్లల్లో జ్ఞానాత్మక తార్కిక నైపుణ్యాలను స్థానిక, రాష్ట్ర, జాతీయ భాషల్లో మాతృభాషల్లో పెంపొందించడానికి మాతృభాషతో ప్రారంభించి, ద్వితీయ భాషగా ఒడిశా మరియు తృతీయ భాషగా ఆంగ్లభాషల్లో సమానంగా నిర్వర్తించు సామర్థ్యాన్ని పెంపొందించుటకు ఉద్దేశించిన బహుభాషావిద్యా పథకమిది. ఒడిశా రాష్ట్రంలో ఒడియా బోధనా మాధ్యమంగా విద్య ఉంది. ఇది ఒడియా మాతృభాష కానటువంటి గిరిజన పిల్లలకు ఒక సవాలు. పాఠ్యపుస్తకాల్లోని విషయం ఈ పిల్లలకు పరిచితం కానట్టిది. తద్వారా వారు తరగతి గదిలోని బోధనాభ్యసనను సమగ్ర పరచుకోలేకపోతున్నారు. ఇది వారి జ్ఞాపకశక్తి, అభ్యసనఫలితాల సాధనమీద ప్రతికూల ప్రభావాన్ని చూపెడుతుంది. మాతృభాషాధారిత బహుభాషావిద్యా పథకంలో, పాఠశాల విద్య మాతృభాషలో మొదలై క్రమంగా ఇది అదనపు భాషల్లోకి ప్రవేశిస్తుంది. తొలి తరగుతుల్లో అభ్యాసకులకు బాగా తెలిసిన భాష అయిన మాతృభాషలో విద్య గఱపడం మూలాన వారు విద్యలో బలిష్టమైన పునాదిని ఏర్పరచుకొనగల్గుతారు. పిల్లలు తమ జ్ఞానాన్ని, అనుభవాలను మాతృభాషాధారితంగా తరగతి గదిలోకి తీసుకొని రావడం ద్వారా, పిల్లల ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవం పెరిగేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుంది. ఈ బహు భాషా కార్య క్రమాన్ని, 17 గిరిజన ప్రభావిత జిల్లాలలోని వివిధ పాఠశాలల్లో 21 గిరిజన భాషల్లో నిర్వహిస్తున్నారు.

## కృత్యాధారిత అభ్యసన నమూనా – ప్రజ్ఞ – గుజరాత్ :

గుజరాత్ రాష్ట్రంలోని భావ్‌నగర్‌లోని దక్షిణామూర్తి పాఠశాలలో దివంగత శ్రీ గిజుభాయ్ చేసిన కృషి వల్ల కృత్యాధారిత ఆనందకరమైన అభ్యసనంగా ఈ రాష్ట్రంలో చాలా పేరుపొందింది. ప్రాథమిక తరగతుల పాఠ్యపుస్తకాలు కూడా ఇదే బోధనాశాస్త్ర ఆధారంగా అభివృద్ధి చేయబడ్డాయి. ఏది ఏమైనప్పటికీ ('గుణోత్సవ్'–1 2009 సం॥లో) 5వ తరగతి పూర్తి గావించినప్పటికీ చాలా మంది పిల్లల్లో పఠనం, లేఖనం, సంఖ్యాశాస్త్ర భావనలు వంటి ప్రాథమిక నైపుణ్యాలు లేవని గమనించారు. ఈ సమస్యను విశ్లేశించినప్పుడు అభ్యసనానికి హామీ ఇచ్చే బోధనాశాస్త్రమొకటి రాష్ట్రానికవసరమని గ్రహించారు. దీని కోసం రాష్ట్రస్థాయి బోధనాశాస్త్ర కార్యశాలను నిర్వహించారు. దీనిలో వివిధ రకాల బోధనా శాస్త్ర నమూనాలను చర్చించిన తదుపరి, మరింత బలోపేతమైన ఎబిసి పద్ధతి అవసరమని నిర్ణయించారు. దీని ప్రకారం రిషివ్యాలీ నమూన నుండి ప్రేరణపొంది ఎమ్.జి.ఎమ్.ఎల్ పద్ధతిలో రాష్ట్రం సవరణలు చేసి ABL ప్రజ్ఞ (ప్రవృత్తి ద్వారా జ్ఞాన్) పద్ధతిలో ముందుకు వచ్చింది. రాష్ట్రస్థాయి కోర్ బృందం ఎర్పడింది. ఇతర రాష్ట్రాలలో ఎమ్.జి.ఎమ్.ఎల్ లాంటి పద్ధతులనమలు చేస్తున్న పాఠశాలలను కోర్ బృందం వారు సందర్శించారు. అదే కోర్ బృందం, ఎ.బి.ఎల్ ప్రజ్ఞా పద్ధతికి కొత్త విషయ సామగ్రిని, యూనిసెఫ్ సహకారంతో అభివృద్ధిపరచారు. అభ్యసన చక్రంలోని (ప్రవేశిక, అభ్యాసం – మూల్యాంకనం) ప్రతిభావనను, ఎబిఎల్ ప్రజ్ఞా పద్ధతిలో నిర్ధారించారు.

### పథక వివరాలు :

- విషయాన్ని చిన్ని చిన్న కృత్యాలుగా విభజించి, ప్రతిదానికి ఒక నిర్ధిష్టమైన కార్డు ఉంటుంది.
- పిల్లలు ఒక దాని తరువాత ఒక కృత్యాన్ని పూర్తిచేయుటకు విషయాన్ని సోపాన క్రమంలో అమర్చారు.
- పిల్లలను నాలుగు రకాల సమూహాలుగా విభజిస్తారు. పిల్లలు వారి వారి పురోగతిని బట్టి ఒక సమూహం నుండి మరొక సమూహంలోకి వారే మారుతారు.

- 3 రకాల ప్రతిచర్యలు (ఉపాధ్యాయుడు విద్యార్థి; విద్యార్థి - విద్యార్థి మరియు విద్యార్థి - సామగ్రి) విధిగా జరిగేటట్లు చూస్తారు.
- ప్రతి విద్యార్థి అన్ని భావనలకు, ప్రాథమిక అభ్యసన చక్రం పూర్తిచేస్తాడు.
- 'ప్రజ్ఞా'లో ప్రతి విద్యార్థి సోపానంలో ఆద్యంతం మదింపు చేస్తారు. అంటే నిరంతర మూల్యాంకనమనేది దీనిలో అంతర్భాగమని చెప్పవచ్చు.

**ప్రభావం *(Impact)* :**

పిల్లల విద్యాసాధన మెరుగుపడింది. మూడు బృహత్ అధ్యయనాల ద్వారా ప్రజ్ఞా పాఠశాలల్లోని విద్యార్థుల సాధన, ప్రజ్ఞా పాఠశాలలు కాని విద్యార్థుల సాధన కంటే మెరుగ్గా ఉందని గమనించారు. ఈ మూడింటిలో మొదటి పరిశోధనను నిర్వహించినది 'ప్రథమ్, రెండవది యూనిసెఫ్ మరియు మూడవది గుజరాత్‌రాష్ట్ర విద్యాశాఖ. ఇందులో పరిశీలించి మరొక గొప్ప లాభం ఏమిటంటే, 'ప్రజ్ఞా' తరగతిగదులనేవి సమ్మిళిత తరగతి గదులు. ఎందుకంటే, విద్యార్థులు వారివారి పురోగతిననుసరించి వివిధ సమూహాలకు మారడం ద్వారా ప్రతి విద్యార్థి ఇతర విద్యార్థులందరితో కలిసి పనిచేసే అవకాశాన్ని పొందుతారు.

అభ్యసన సాధన మెరుగుపడే బృహత్ ప్రయోజనంతోపాటు పరిశీలింపబడిన మరికొన్ని ఇతర లాభాలు:

- ప్రైవేటు పాఠశాలలు ఈ అభ్యసన ఉపగమాలతో ప్రేరణపొంది, తమ పాఠశాలల్లో అమలు చేస్తున్నాయి.
- పరస్పరప్రతిచర్య వినూత్న బోధన అనేది వినడం మాట్లాడడం, సృజనాత్మక ఆలోచనలకు విరివిగా అభ్యాసాన్ని కల్గించుట వల్ల భాషను వినియోగించడంలో ధారాళత మరియు విశ్వాసాన్ని పెంపొందిస్తుంది.
- ఇది అనుభవం, భారంలేని అభ్యసన ద్వారా పిల్లలు నేర్చుకొనే అవకాశాన్ని కల్పిస్తుంది.
- పిల్లలు వివిధ ప్రాజెక్టు పనులను, క్షేత్ర కృత్యాలలో పాల్గొంటారు.
- పిల్లలు ఏదో ఒకటి సృష్టించి, ప్రదర్శించుటకు అనేక అవకాశాలు కల్గి ఉంటారు.

ఈ పథకం 2010 సం॥లో 256 పాఠశాలల్లో ప్రారంభమైనది. 2017-18 సం॥వరకు ఇది 22,000 పాఠశాలలకు క్రమంగా విస్తరించింది. అటుపిమ్మట కొన్ని మార్పులతో ఈ "ప్రజ్ఞ" పథకాన్ని 2018-19 సం॥లో రాష్ట్రంలోని అన్ని పాఠశాలలకు విస్తరించారు.

## మధ్యాహ్న భోజనం : నూతన ఉపగమం

పిల్లల నమోదు, హాజరు మరియు నిలుపుదలను పెంచటంతోపాటు పిల్లల పౌష్టికాతాస్థాయిని పెంచుటకై కేంద్రం సహాయం అందించే పథకం నేషనల్ ప్రోగ్రాం ఆఫ్ న్యూట్రిషనల్ సపోర్ట్ ప్రైమరీ ఎడ్యుకేషన్ (NP-NSPE) ఆగష్టు 15, 1995లో ప్రవేశపెట్టబడింది. తదుపరి, 2008-09లో ఈ పథకం ఉన్నత ప్రాథమిక తరగతులకు విస్తరించబడి, దానిపేరు "నేషనల్ ప్రోగ్రాం ఆఫ్ మిడ్ డే మీల్ ఇన్ స్కూల్"గా మార్చబడింది. ఇది మధ్యాహ్నభోజన పథకంగా ప్రాచుర్యం పొందింది. ఇది, (MDMS) ప్రభుత్వ, ప్రభుత్వ సహాయంతోనడిచే పాఠశాలలన్నింటిలో 1 నుండి

8 వరకు చదివే విద్యార్థులతో పాటు, సమగ్ర శిక్షా పథకం మద్దతుతో నడిచే ప్రత్యేక శిక్షణాకేంద్రాలు అనగా (STC) మదరసాలు, మక్తబాలలోని వారందరికీ వర్తింపజేశారు. ఈ పథకం లక్ష్యాలలో పిల్లల పౌష్టికస్థాయిని పెంచడం ఒకటి. భారతదేశంలో అత్యధిక పిల్లలను పట్టి పీడిస్తున్న ఆకలి సమస్యను తీర్చడానికి ప్రాథమిక పాఠశాలల పిల్లలకు –450 కెలరీలు, ప్రాథమికోన్నత పాఠశాలల పిల్లలకు – 700 కెలరీల చొ॥న ప్రతి పిల్లవాడు పొందాలని MDM మార్గదర్శకాలలో సూచించారు.

2018–19 సం॥లో 11.34 లక్షల పాఠశాలలో 1 నుండి 8 తరగతులో చదువుచున్న 9.17 కోట్ల మంది పిల్లలకు ఈ పథకం వర్తింపజేశారు.

### *పాఠశాలల్లో పౌష్టిక ఉద్యానవనం ఏర్పాటు (School Nutrition Garden SNG) :*

పాఠశాల ఆవరణలో మధ్యాహ్న భోజన తయారీకి ఉపయోగపడే గుల్మములు, (Herbs) ఫలములు, కూరగాయలు పెరిగే ప్రదేశమే పాఠశాల పౌష్టిక ఉద్యానవనం. పాఠశాల పౌష్టిక ఉద్యానవనాన్ని అభివృద్ధి చేయడంలో గల లక్ష్యాలు పౌష్టిక సూక్ష్మ పౌష్టిక విలువల లోపాలను అధిగమించుటతో పాటు ప్రకృతిలోను, ఉద్యానవన నిర్వహణలోను ప్రత్యక్ష అనుభవాలనందించడం SNG ని ఏర్పాటు చేయుటకు పెద్ద భూభాగమేమీ అవసరంలేదు దీనికోసం భవనాల పైకప్పులను కూడ వినియోగించవచ్చు. అక్కడ ఫలాలు, కూరగాయలను తొట్లలో ఉంచి పెంచవచ్చు. భూమి లభ్యంకాని సందర్భంలో చిన్నచిన్న కంటేనర్లు, క్యాన్లు, జార్లు, పడవేసిన మట్టికుండలు, చెక్కపెట్టెలు, పింగాణి సింకులు, ఆహారపు డబ్బాలు, పిండి సంచులు మొ॥ వాటిలో కూడా మొక్కలను పెంచవచ్చు. NSPలో పెంచిన మొత్తం కూరగాయలు, ఫలాలతోపాటు వృక్షభాగాలు (అరటి, సోరకాయ, గుమ్మడికాయ, ఆకులు (కరివేపాకు, మెంతి, పాలకూర), పుష్పాలు, (గుమ్మడి, మునగ) కూరగాయలతో (సోరకాయ, గుమ్మడికాయ, బీరకాయ)ను MDM లో వినియోగించాలి. రాష్ట్ర ప్రభుత్వం, కృషి విజ్ఞాన్ కేంద్ర, వ్యవసాయ/ఉద్యానవన విభాగం, ఆహార, పోషణాసంస్థ, రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయాలవంటి వాటితో అనుసంధానమై SNGలను ఏర్పాటుచేయాలి.

'ఫ్లెక్సిఫండ్ కాంపొనెంట్ ఫర్ ఇన్నోవేటివ్ ఇంటర్వెన్షన్స్' అనేదాని కింద, MDM పథకానికి, ప్రతి పాఠశాల పౌష్టిక ఉద్యానవనానికి రూ.5000/– చొప్పున వినియోగించవచ్చు. ఇట్టి మొత్తాన్ని విత్తనాలు, పనిముట్లు, కంపోస్ట్ మొ॥ వాటిని కొనుటకు వినియోగించే వ్యయాన్ని కేంద్రం, రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు పంచుకోవలసి ఉంటుంది. ప్రస్తుత మార్గదర్శకాల్లో కొద్దిపాటి మార్పులతో ఈ పథకం అమలు అధికారాన్ని జిల్లా మెజిస్ట్రేట్ అధ్యక్షతన ఉండే జిల్లా స్థాయి కమిటీకి అప్పగించారు. ఈ కమిటీ ఆయా పాఠశాలల నిర్ధిష్ట అవసరాల మేరకు సగటున ప్రతిపాఠశాల పౌష్టిక ఉద్యానవనానికి రూ.5,000/– లకు లోబడి నిధులను కేటాయించాలి. విత్తనాలు / మొక్కలను వ్యవసాయ / ఉద్యానవన విభాగం నుండి పొందవచ్చు. పాఠశాల ప్రహరీగోడ నిర్మాణానికి, పాఠశాల ఆవరణ స్థలాన్ని చదును చేయడం మొ॥ వాటి కోసం రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖకు సంబంధించిన 'మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం'తో అనుసంధానం కావాలి. ఈ పథకం కింద సహాయానికి అర్హమైన పనులకు సంబంధించి కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ ద్వారా 2018–19 ఆర్థిక సంవత్సరానికై వెలువరించిన మాస్టర్ సర్క్యులర్ ప్రకారం నిధులను వినియోగించాలి.

SCERT TELANGANA

## తిథి భోజన్ (Tithi Bhojan) :

పాఠశాలల్లో చదువే పిల్లలకు అదనపు పౌష్టికతను అందించుట కోసం తిథిభోజన్ అనే కార్యక్రమాన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ప్రారంభించాయి. ఈ కారక్రమం కింద పండుగలు, వార్షిక జన్మదినోత్సవాలు, వివాహాలకు మరియు జాతీయ పండుగల వంటి ప్రత్యేక సందర్భాలలో కమ్యూనిటీ సంపూర్ణ భోజనాన్ని లేదా అదనపు ఆహారపదార్థాలను అందిస్తుంది. మధ్యాహ్న భోజన పథకానికి ఇది బదులుగా కాకుండా, దానికి ఇది పూరకంగానో, ప్రోత్సహకంగానో ఉంటుందని నొక్కిచెప్పారు. తిథిభోజన్ గురించి మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ మార్గ దర్శకాలను ఇప్పటికే ఇచ్చి ఉన్నది. ఈ తిథిభోజన పథక భావనను రాష్ట్రాలు, కేంద్రపాలితప్రాలు అస్సాం (సంప్రీతిభోజన్), ఆంధ్రప్రదేశ్ (విందుభోజనం) దాద్రా మరియు నగర్‌హవేలి (తిథిభోజన్), దామన్ మరియు డయ్యూ (తిథిభోజన్), గుజరాత్ (తిథిభోజన్), హర్యానా (బేటీకా జన్మదిన్), కర్నాటక (షాలెగాగి నావు నీవు), మధ్యప్రదేశ్, మహారాష్ట్ర (స్నేహభోజన్), చండీఘర్ (తిథిభోజన్), పుదుచ్చేరి (అన్నదానమ్), పంజాబ్ (ప్రతిభోజన్), రాజస్థాన్ (ఉత్సవ్‌భోజ్) తమిళనాడు (నత్ విరుంధు) మరియు ఉత్తరాఖండ్ (విశేషభోజన్)లుగా అమలుచేస్తున్నాయి.

## ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖతో అనుసంధానం :

మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ, మధ్యాహ్నభోజన పథకంలోని ఆరోగ్యం మరియు పౌష్టికతలకోసం ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖతో అనుసంధానమవ్వాలి.

1. 'రాష్ట్రీయ బాలస్వాష్థ కార్యక్రమ్' (RBSK) కింద, ఎలిమెంటరీ తరగతుల (2 నుండి 8) కు చెందిన విద్యార్థులకు, 6–14 సం॥ వయస్సు గల్గిన పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఇవి తప్పనిసరిగా జరపాలని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సూచించారు.
2. ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖతో అనుసంధానమై సూక్ష్మ పోషకాలు పిలల్లకు అందిస్తారు. వీక్లీ ఐరన్ అండ్ ఫోలిక్ ఆసిడ్ సప్లిమెంటేషన్ ప్రోగ్రాం (WISF) కింద ఐరన్ మరియు ఫోలిక్ ఆసిడ్ మాత్రలను కూడా పిలలకు ఇస్తారు.
3. నేషనల్ డీ వార్మింగ్ డే (NDD) కింద పిల్లలకు డీ వార్మింగ్ మందులు, (Albendazole-400) సంవత్సరానికి రెండు పర్యాయాలు ఇస్తారు.

## వంటల పోటీ :

2019–20 సంవత్సరంలో మధ్యాహ్నభోజన పథకంలో వంటల పోటీ ఒక ప్రధాన అంశమైనది. ఈ వంటల పోటీ నిర్వహణ ప్రధానలక్ష్యాలు : మొత్తం కూరగాయలు (కాండములు, ఆకులు, పై పొట్టులు) ఉపయోగించి తయారు యేసిన ఉత్తమ వంటకాలకు ప్రోత్సాహకాలనివ్వడం. వంటమనుషులు, సహాయకులను ప్రేరేపించుట, సాంప్రదాయక ఆహారపుటలవాట్ల కనుగుణంగా, స్థానికంగా లభ్యమయ్యే ఆహార వస్తువులనుపయోగించి మధ్యాహ్న భోజన తయారీని బలోపేతం చేయడం, మధ్యాహ్నభోజనం తయారీలో సమాజ భాగస్వామ్యాన్ని వృద్ధి చేయడం, మధ్యాహ్నభోజన పథకలబ్ధిదారులుగా, ప్రాథమిక తరగతులనుండి ఒకరు, ప్రాథమికోన్నత తరగతులనుండి మరొకరిని న్యాయనిర్ణేతలుగా చేర్చుకోవడం జరుగుతుంది. వీరికి అదనంగా పౌష్టికతానిపుణులను కూడా ఈ వంటల పోటీలో చేర్చుకోవచ్చు. విజేతలకు సముచిత బహుమానాలనిచ్చి, తగినరీతిలో సత్కరించాలి.

SCERT TELANGANA

## సమగ్రశిక్షా అమలు, మధ్యాహ్న భోజన పథకం మరియు కొన్ని ఉత్తమ విధానాలు :

విద్యా ప్రమాణాల అభివృద్ధి, విద్యార్థులలబ్ధి కొఱకు, సమగ్రశిక్షా, MDM మరియు కొన్ని ఉత్తమ విధానాలలోని సౌకర్యాలను గరిష్ఠంగా వినియోగించుకోవడానికి ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు కలసి తమ పాఠశాల ప్రణాళికను రూపొందించుకోవాలి. ఈ సౌకర్యాలను వారు, వారి పాఠశాల కార్యక్రమాలలో జోడించుటకు, పాఠశాల కార్యక్రమాలను పునఃసమీక్షించుకోవాలి. వారు ఇంకను ఈ సౌకర్యాలలో కొన్నింటిని తరగతిగది ప్రక్రియల్లో సమైక్యపరచుటకు లేదా, ఇవి ఏవిధంగా తరగతిగది ప్రక్రియను బలోపేతం చేయడానికి దోహదపడుతవో, తదనుగుణంగా ఇకోక్లబ్, యూత్ క్లబ్, గ్రంథాలయం మొ॥ వాటితో కూడి ప్రణాళికలు రూపొందించుకోవాలి.

**కృత్యం :**

ప్రతి సమూహంలో ఆరుగురు పాల్గొనేలా చిన్న చిన్న సమూహాలను ఏర్పరచి, ఈ కార్యక్రమాల అమలులో ఎదురయ్యే సవాళ్ళను అధిగమించుటకు తగిన పరిష్కారాలను గురించి చర్చించిన పిదప వాటిని ప్రదర్శించమని కోరాలి.

SCERT TELANGANA